జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 04 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 27 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: త్రయోదశి - 06:58:20 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 15:21:17 వరకు కరణంతైతిల - 06:58:20 వరకు, గర - 19:00:31 వరకు పక్షంశుక్ల యోగంగణ్ణ - 15:40:18 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

**ఎప్‌స్టీన్ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ**

వాషింగ్టన్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం

మిగతా1 2లో..

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

**సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ**
**ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా**

న్యూఢిల్లీ,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను

మిగతా 2లో..



# చేనేతల జీవితం.. టెక్స్‌టైల్స్

- టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి
- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
- టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- టెక్స్‌టైల్ తెలంగాణ డిఎన్ఎలోనే ఉంది
- పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉంది
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామిక వేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం

మిగతా 2లో..

**నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ఏలోనే ఉందన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని అన్నారు.**



భారత నౌకాదళ అమ్ముల పొదిలో

# మరో అస్త్రం

## అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం

**విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



విశాఖపట్నం,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న

మిగతా 12లో..



# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

**క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డ ఇరాన్**
**భారీగా మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన**

కువైట్ సిటీ,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మినా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మినా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మినా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను

మిగతా 12లో..



## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

**పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం**
**నిధులు సమకూర్చాలని సీఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు

మిగతా 2లో..

## వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

- ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా
- తనిఖీల్లో అక్రమ లావాదేవీలు, లంచాలు గుర్తింపు
- భారీగా నగదు, నగలు, అనేక డాక్యుమెంట్లు స్వాధీనం

వరంగల్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, డాక్యుమెంట్లు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల నుంచి

మిగతా 12లో..

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

**తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం**
**ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం**
**బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**
**మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి**

12లో

## దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక

మిగతా 12లో..

# బీఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

- బీజేపీలో రాముడి రాజకీయం
- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్



మంచిర్యాల,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు

మిగతా 2లో..

# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

**ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం**
**కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్**
**తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా**

## ఇది క్షమించరాని మహాపరాధం..

## ప్రజలను మోసం చేసే యత్నం

**తెలంగానలో ఏం చేశారని కేరళం ప్రచారం వెళ్లారు?**
**సీఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని

మిగతా 2లో..

# సంపాదకీయం

## ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷–ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్చిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా– ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా– ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా– ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

మొదటిపేజీ తరువాయి..

ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్–అహ్మదీ ర్గి÷నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# బీఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్టాల్లో్ర సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం



మొదటిపేజీ తరువాయి..

పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు.


సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్ధాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామన్నారు. జైలుకు పంపుతామని, రూ.లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ఒక్క కేసులోనూ చర్యలు తీసుకోలేదు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి?, దర్యాప్తు ఎక్కడికి పోయింది?. ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దే. వేరే వాళ్లపై నెట్టడం కాదు, తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అమలు చేయాల్సిన ప్రజాస్వామ్య బాధ్యతా ఆ ప్రభుత్వానిదే' అని కిషన్ రెడ్డి తెలిపారు.

# చేనేతల జీవితం.. టెక్స్‌టైల్స్



మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ



ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

# యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

మొదటిపేజీ తరువాయి..

తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబందించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను అమెరికా న్యాయవ్యవస్థ డోజ్ జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

# రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చడ్డా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చడ్డాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చడ్డా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చడ్డా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

- సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న సుదర్శన్ రెడ్డి
- ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




**బాసర, ఎప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** బాసర ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, సర్పంచ్ వెంకటేష్ గౌడ్ లక్ష్మణరావు నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రక భావి ఇప్పుడు చెత్తకుప్ప



**నేరడిగొండ, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) :** ఒకప్పుడు ఆ గ్రామం దాహార్తిని తీర్చిన జలవనరు అది.. ఎంతో మందికి జీవనాధారమైన ఆ చారిత్రక బావి నేడు అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారింది. నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామ బీసీ కాలనీలో గల పురాతన బావి సరైన నిర్వహణ లేక తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రస్తుతం ఈ బావి గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయి కంపు కొడుతోంది.

**అనారోగ్యాలకు నిలయంగా..**

గతంలో ఈ బావి నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండేవని, తాగునీటితో పాటు పశువుల అవసరాలకు కూడా గ్రామస్థులు ఈ నీటినే వాడేవారని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. అయితే, కాలక్రమేణా బావి చుట్టూ ఉన్న రక్షణ గోడలు శిథిలం కావడం, పర్యవేక్షణ కరువవడంతో అది కాస్త చెత్తను పారబోసే అడ్డాగా మారింది. ప్రస్తుతం బావిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కుళ్ళిన ఆకులు పేరుకుపోయి నీరు కలుషితమైంది. దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లడమే కాకుండా, దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, బావి చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కల కారణంగా పాములు, విషకీటకాలు చేరుతున్నాయని వాపోతున్నారు.

**పునరుద్ధరించాలని డిమాండ్ :**

వేసవి కాలం దృష్ట్యా భూగర్భ జలాల సంరక్షణ ఎంతో ముఖ్యం. ఇలాంటి తరుణంలో ఇంతటి చారిత్రక నేపథ్యం ఉన్న బావిని వదిలేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి, తక్షణమే బావిలో పూడికను తొలగించి, రక్షణ గోడలు నిర్మించాలని కోరుతున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టి ఈ చారిత్రక బావిని మళ్లీ ప్రజలకు ఉపయోగపడేలా పునరుద్ధరించాలని బీసీ కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కుప్పి ప్రాజెక్టు వద్దు మా ఊరు మా భూములు మాకే ముద్దు

కుప్పి ప్రాజెక్ట్ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి
: ముంపు బాధితుల విన్నపం



**నేరడిగొండ, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో ప్రతిపాదిత కుప్పి ప్రాజెక్ట్ నిర్మాణంపై స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 5.6 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో దాదాపు 1800 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టు వల్ల వేలాది ఎకరాల పంట భూములు, గిరిజన గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన చెందుతున్నారు.

**ముంపు ముప్పు – రైతుల ఆందోళన :** ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే కుమారి, కుప్పి గ్రామాలతో పాటు గాజిలి, గాంధారి వంటి గిరిజన గూడెంలు ముంపుకు గురవుతాయి. దీనివల్ల:

- సుమారు 3000 మంది జనాభా నిరాశ్రయులవుతారు.
- వెయ్యికి పైగా గృహ సముదాయాలు నీట మునుగుతాయి.
- రెండు పంటలు పండే అత్యంత సారవంతమైన 2000 ఎకరాల సాగుభూమి కోల్పోవాల్సి వస్తుంది.

"మా ఊరు – మా భూములు మాకే ముద్దు" అంటూ ఇప్పటికే ఈ ప్రాంత రైతులు పలుమార్లు ప్రాజెక్ట్ నిర్మాణానికి అడ్డుపడ్డారు.

**తక్కువ ఖర్చుతో ప్రత్యామ్నాయ మార్గాలు :** ప్రభుత్వానికి భూసేకరణ సమస్య లేకుండా, నిర్వాసితుల గోడు లేకుండా అంతే సామర్థ్యంతో ప్రాజెక్టులు నిర్మించడానికి భౌగోళికంగా అనుకూలమైన ప్రత్యామ్నాయాలను గ్రామస్తులు సూచిస్తున్నారు: బజార్‌హత్నూర్ మండలంలోని మోదే గ్రామానికి దిగువన ఉన్న లోయలో ఎలాంటి ముంపు లేకుండా 3 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మించవచ్చు. చీకట్ల లొద్ది ప్రాజెక్ట్: పొచ్చెర జలపాతానికి రెండు కిలోమీటర్ల దిగువన ఉన్న చీకట్ల లొద్దిలో 2 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అవకాశం ఉంది.

**ప్రభుత్వానికి విన్నపం :** ప్రస్తుత ఆర్థిక సంక్షోభ సమయంలో కుప్పి ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో సగం వ్యయంతోనే ఈ ప్రత్యామ్నాయ ప్రాజెక్టులను నిర్మించవచ్చని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నీటిపారుదల శాఖతో ఈ ప్రాంతాల్లో ప్రాథమిక సర్వే చేయించి, నిర్వాసితుల సమస్య లేకుండా నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రసూల్‌పల్లిలో బౌన్సర్‌గా మెరుగైన గుర్తింపు

– కష్టానికి కట్టుబాటు క్రమశిక్షణే విజయానికి మార్గం – యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రవీణ్



**జైపూర్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :** గ్రామంలో యువకుడు ప్రవీణ్ ప్రత్యేక బౌన్సర్‌గా గుర్తింపు పొందాడు. జైపూర్ మండలంలోని రసూల్‌పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడు తన కష్టంతో బౌన్సర్‌గా గుర్తింపు పొందుతూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. సాధారణ కుటుంబంలో జన్మించిన ప్రవీణ్ చిన్ననాటి నుంచే శారీరక దారుఢ్యంపై ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాడు. తన కష్టంతోనే ఎదిగిన యువకుడిగా నిలిచాడు. చిన్ననాటి నుంచే శారీరక దారుఢ్యం పై ఆసక్తి పెంచుకున్న అతను గ్రామంలో సరైన సదుపాయాలు లేకపోయినా ఆపకుండా కృషి కొనసాగించాడు. ప్రతిరోజూ తెల్లవారుజామునే లేచి కఠినమైన వ్యాయామాలు చేయడం ఆహార నియమాలు కట్టుదిట్టంగా పాటించడం ద్వారా తన శరీరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకున్నాడు. మొదట్లో గ్రామస్థుల నుంచి పెద్దగా గుర్తింపు లేకపోయినా, తన పట్టుదలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. చిన్న చిన్న ఈవెంట్లలో భద్రతా సిబ్బందిగా మొదలైన అతని ప్రయాణం ఇప్పుడు పెద్ద స్థాయి కార్యక్రమాలు ప్రముఖుల ఈవెంట్ల వరకు చేరుకుంది. ఎత్తైన కాయదేహం ధైర్యసాహసాలు క్రమశిక్షణ కలగలిపిన వ్యక్తిత్వంతో ప్రవీణ్ ఎక్కడ పనిచేసినా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. అతని ప్రత్యేకత కేవలం బలం మాత్రమే కాదు పనిపై నిబద్ధత సమయపాలన బాధ్యతాయుతమైన ప్రవర్తన ప్రతి ఈవెంట్‌లో తన పనిని అంకితభావంతో చేస్తూ నిర్వాహకుల నమ్మకాన్ని గెలుచుకున్నాడు. అందుకే అతనికి అవకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామ యువతకు ప్రవీణ్ నిజమైన రోల్ మోడల్‌గా మారాడు. సౌకర్యాలు లేకపోయినా సంకల్పం ఉంటే చాలు అనే సందేశాన్ని తన జీవితంతోనే నిరూపించాడు. చాలా మంది యువకులు ఇప్పుడు అతన్ని చూసి జిమ్‌కి వెళ్లడం, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం మొదలుపెట్టారు. ప్రవీణ్ లక్ష్యం ఇక్కడితో ఆగలేదు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో బాడీబిల్డింగ్‌లో గుర్తింపు సాధించాలని, తన గ్రామానికి పేరు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అలాగే, రసూల్‌పల్లిలోనే ఒక మంచి జిమ్ స్థాపించి యువతకు శిక్షణ కల్పిస్తున్నాడు. సాధారణ స్థితి నుంచి అసాధారణ స్థాయికి చేరుకున్న ప్రవీణ్ కథ, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. రసూల్‌పల్లి యువత బౌన్సర్ ప్రవీణ్. పేరు ను గర్వంగా చెప్పుకుంటున్నారు.

## అరుదైన రాజకీయ దృశ్యం

మంచిర్యాలలో ఎమ్మెల్యేల ఆత్మీయ కలయిక






**మంచిర్యాల, 3,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా రాజకీయ వేదికపై అరుదుగా కనిపించే దృశ్యం శుక్రవారం మంచిర్యాలలో ఆవిష్కృతమైంది. జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ (డీసీసీ ) సర్వసభ్య సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామికి స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని హెలిప్యాడ్ వద్ద మంత్రి రాక సందర్భంగా, చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర గనులు కార్మిక శాఖ మంత్రి సహా పలువురు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో పాటు ప్రజాప్రతినిధులు ఆత్మీయంగా కలిసి స్వాగతం పలికిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే అలాగే, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక వెంకట్ స్వామి పరస్పరం అభివాదాలు చేసుకుంటూ మంచిర్యాల ఎమ్మెల్యే మంత్రిని సన్మానించిన ఈ దృశ్యం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఇదే సందర్భంలో జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అలాగే ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి స్వాగతం పలికారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించేందుకు నిర్వహించిన ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోగా, నేతల మధ్య కనిపించిన ఆత్మీయత మరియు సమన్వయం జిల్లా ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఏదేమైనా మంచిర్యాల, చెన్నూరు ఎదురెదురు పడి పరస్పరం ఒకే దగ్గర కలవడం, పలకరించుకోవడం మంచిర్యాల జిల్లాలోనే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరంగా కూడా సంచలనగా మారిందని చెప్పాలి. మరి ఈ కలయిక కేవలం ఈరోజు జరిగే సమావేశం వరకేనా లేక ముందు ముందు కూడా కొనసాగుతుందా భవిష్యత్తు నిర్ణయిస్తుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## ఓపెన్ కాస్ట్‌ల వైఫల్యం... అండర్‌గ్రౌండ్ గనులే ఆధారం





### శ్రీరాంపూర్ ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు చేజార్చిన సింగరేణి

**మంచిర్యాల, 3, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి కొల్లీరీస్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి గణాంకాలు నిరాశాజనకంగా నమోదయ్యాయి. భారీ లక్ష్యాలతో ప్రారంభమైన ఈ ఏడాది చివరికి ఓపెన్ కాస్ట్ గనుల పనితీరు దెబ్బతినడంతో మొత్తం ఉత్పత్తి లక్ష్యాలు చేజారిపోయాయి. అండర్‌గ్రౌండ్ గనులు మాత్రం కొంతవరకు నిలదొక్కుకుని సంస్థకు ఆధారంగా నిలిచాయి. ఈ ఏడాదికి మొత్తం 65,16,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించగా, కేవలం 44,06,291 టన్నులు మాత్రమే సాధించగలిగారు (68 శాతం). గత సంవత్సరం 57,86,282 టన్నులతో పోలిస్తే ఈ ఏడాది 13,79,991 టన్నుల తగ్గుదల నమోదైంది. అండర్‌గ్రౌండ్ గనుల విషయానికి వస్తే, 15,16,000 టన్నుల లక్ష్యానికి గాను 13,57,414 టన్నులు ఉత్పత్తి చేసి (90 శాతం) సాధించాయి. గత ఏడాది 15,56,187 టన్నులతో పోలిస్తే స్వల్ప తగ్గుదల ఉన్నప్పటికీ, స్థిరమైన పనితీరు కనబర్చాయి. ఆర్ కే – 5, ఆర్ కే – 7 గనులు లక్ష్యాలకు సమీపంగా ఉండగా, ఆర్ కే న్యూ టెక్ గని లక్ష్యాన్ని మించి (113 శాతం) సాధించి ప్రత్యేకంగా నిలిచింది. ఎస్ ఆర్ పీ – 1 గని కూడా (103 శాతం) సాధించగా, ఐ కే – 1ఏ (81 శాతం), ఎస్ ఆర్ పీ – 3 ఉ 3ఏ (74 శాతం) గనులు కొంత వెనుకబడ్డాయి. ఆర్ కే – 6 గని మూసివేత ప్రభావంతో (68 శాతం) వద్ద నిలిచింది.

ఇక ఓపెన్ కాస్ట్ గనుల పరిస్థితి మాత్రం తీవ్రంగా నిరాశ కలిగించింది. 50,00,000 టన్నుల భారీ లక్ష్యానికి గాను కేవలం 30,48,877 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయగలిగారు (61 శాతం). గత సంవత్సరం 42,30,095 టన్నులతో పోలిస్తే 11,81,218 టన్నుల భారీ లోటు కనిపించింది. ముఖ్యంగా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ – 2 ప్రాజెక్టు (59 శాతం) మరియు ఐ కే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు (66 శాతం)లో ఉత్పత్తి తగ్గుదల మొత్తం పనితీరుపై తీవ్ర ప్రభావం చూపింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో కీలకమైన ఓబీ (మట్టి తొలగింపు) పనులు కూడా లక్ష్యానికి దూరంగా నిలిచాయి. 48.05 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను కేవలం 12.87 మాత్రమే సాధించడంతో (27 శాతం) సాధన నమోదైంది. ఇది ఉత్పత్తి తగ్గుదలకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. మొత్తం గణాంకాలు పరిశీలిస్తే అండర్‌గ్రౌండ్ గనులు కొంతవరకు ఉత్పత్తిని నిలబెట్టినా, ఓపెన్ కాస్ట్ గనుల వైఫల్యం కారణంగా శ్రీరాంపూర్ ఏరియాలో మొత్తం లక్ష్యాలు చేజారిపోయాయి. ఉత్పత్తి పెంపు కోసం భవిష్యత్తులో ఓపెన్ కాస్ట్ గనులపై ప్రత్యేక దృష్టి, ఓబీ పనుల వేగవంతం, సాంకేతిక మరియు నిర్వహణ పరమైన మెరుగుదల అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## యాజమాన్యం, ప్రభుత్వము కార్మికులను తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురిచేసింది

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు




**మంచిర్యాల, 3 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వము కలిసి కార్మికులను తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురిచేస్తున్నాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం మొదటి బదిలీలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం గని మరియు ఓసీ గనిలో నిర్వహించిన ద్వార సమావేశం బండి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజా రెడ్డి, జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 8 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధికంగా చూపిస్తూ లాభాలు వచ్చినట్టు ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకునేందుకు సింగరేణి అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. కార్మికుల కష్టార్జిత ఫలితాలను పంచే సమయంలో సగానికి తగ్గించి ఇవ్వడం దోపిడీకి నిదర్శన మని మండిపడ్డారు. సింగరేణి కంపెనీకి ప్రభుత్వం చెల్లించాల్సిన 51 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ బోర్డు అంశంపై శాసన మండలిలో ఉప ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగులపై విచారణకు ముందు సింగరేణిలో జరిగిన అక్రమాలు, ఓబీ కాంట్రాక్టులు, డీజిల్ వ్యవహారాలు, జైపూర్ పవర్ ప్లాంట్ లో అవక తవకలపై ఏసీబీ, విజిలెన్స్ వంటి సంస్థలతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. సింగరేణిలో తక్షణమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం, యాజమాన్యం విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీతో పాటు గుర్తింపు సంఘాలు అమలు చేయలేదని, కార్మిక వర్గాన్ని మోసం చేశాయని ఆరోపించారు. సింగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికలు జరిగి రెండేళ్లు కావస్తున్న నేపథ్యంలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, అప్పటి వరకు అన్ని సంఘాలకు సమాన హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇందారం ఓసీకి చెందిన ఏఐటీయూసీ నాయకులు ధరణి దేవేందర్ సహా సుమారు 30 మంది కార్మికులు టీబీజీకేఎస్‌లో చేరగా, నాయకులు వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ జావిద్ పాషా, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, డివిజన్ సెక్రటరీలు గడ్డం మైపాల్ రెడ్డి, గొర్ల సంతోష్, ఫిట్ సెక్రటరీలు గడ్డం మల్లయ్య, గోగర్ల గోపాల్, రామారావు, ఆకుల సతీష్, రమణ కుమార్, వేణుగోపాల్, నరసింహస్వామి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో కూడా విగ్రహాన్ని స్థాపించాలి

– మంచిర్యాల పట్టణం బైపాస్ రోడ్‌లో..
ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**మంచిర్యాల, 3,ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య సేవలను స్మరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యపేట తాలూకా కడవెండి గ్రామానికి చెందిన కొమురయ్య, గొల్ల–కురుమ వర్గానికి చెందిన ధైర్యవంతుడైన యువ నాయకుడిగా భూస్వాములు, రజాకార్ల అక్రమ వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసినట్లు తెలిపారు. నిజాం పాలనలో దేశ్ముఖ్, జమీందారుల దోపిడీ, రజాకార్ల దౌర్జన్యాల వల్ల తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోయిన సమయంలో ఆయన పోరాటం సాయుధ రూపం దాల్చిందన్నారు. కడవెండి,పరిసర గ్రామాల్లో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతు సంఘాలను ఏర్పాటు చేసి, వెట్టి చాకిరి నిర్మూలన, అధిక పన్నుల రద్దు కోసం కొమురయ్య ముందుండి పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయనలాంటి మహనీయుడికి రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో కూడా విగ్రహాన్ని స్థాపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, చంద్రగిరి చంద్రమౌళి, గోలివాడ నర్సింహులు, కీర్తి రవి, వేముల అశోక్, అంకం సతీష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వడూరులో క్రికెట్ సందడి టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్



**నేరడిగొండ, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలం వడూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వడూర్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ అదేపు శ్రీకాంత్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువతకు క్రీడలు ఎంతో అవసరమని, ఆటల పోటీలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా శారీరక ఆరోగ్యానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికే ఇలాంటి టోర్నీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత క్రీడా స్ఫూర్తితో మెలిగి, క్రమశిక్షణతో ఆటల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరడ్ల మమత చంద్రశేఖర్, నాయకులు అదుముళ్ళ భూషణ్, మాజీ ఉప సర్పంచ్ ఫాయాజ్, అస్మాత్, మాజీ దర్భ తండా సర్పంచ్ సుశీల్, అదుముల్ల రాములు, పాల శంకర్, పండరి, ఉషాన్న, స్వామి, మోహన్, దేవుసింగ్, శంకర్, సతీష్, హరీష్, కిశోర్, ప్రశాంత్, అజీమ్, నర్సయ్య, సుదర్శన్ మరియు పెద్ద సంఖ్యలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చేయూత

– బోరు పనులు ప్రారంభించిన సర్పంచ్– శ్రీకాంత్



**నేరడిగొండ ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) :** మండలంలోని వడూర్ గ్రామ పంచముఖి హనుమాన్ మందిర ప్రాంగణంలో భక్తుల నీటి అవసరాల కోసం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన స్వంత నిధులతో బోరు బావిని ఏర్పాటు చేయించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆలయానికి బోరు మంజూరు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బోరు బండికి వడూర్ సర్పంచ్ శ్రీకాంత్ కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎల్లప్పుడూ సహకరిస్తున్నారని, నీటి సౌకర్యం కల్పించడం వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూషణ్, ఫయస్, రాములు, శంకర్, నవీన్, భూమన్న, స్వామి, దేవ్ సింగ్, మోహన్, నర్సయ్య, గంగయ్య, అస్మత్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు చంద్రశేఖర్, అనిల్, రమణ, పోశెట్టి సహా పలువురు గ్రామ ప్రముఖులు హాజరయ్యారు. ఆలయానికి నీటి సౌకర్యం కల్పించి భక్తుల ఇబ్బందులను తొలగించినందుకు వడూర్ గ్రామస్తులు మరియు భక్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

## – బీసీలకు న్యాయం చేయాలంటూ గౌడ్ ఘాటు విమర్శలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి. హరీష్ రావు, వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని కోరగా వెంటనే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బీసీలకు, కుర్వ, గొల్ల, కురుమ సమాజాలకు భారీగా నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం వాస్తవంగా చాలా తక్కువ నిధులు మాత్రమే ఖర్చు చేసిందని ఆయన విమర్శించారు. ఈ అంశంపై శాసనసభలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసినట్లు తెలిపారు. యాదవులకు గొర్లు పంపిణీ, నగదు బదిలీ పథకాలను అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలేదని ఆరోపించారు. మంత్రి వర్గంలో కూడా తగిన ప్రాతినిధ్యం ఇవ్వలేదని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధిపై మాట్లాడుతూ, హరీష్ రావు కృషితో నీటి సరఫరా, రహదారుల అభివృద్ధి గణనీయంగా జరిగిందని చెప్పారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చేవని, ప్రస్తుతం ప్రతిరోజూ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసే దిశగా కృషి చేశామని, పాలమూరు ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, విద్య, ఉద్యోగాల్లో కూడా తగిన అవకాశాలు లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



# దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో ఆయన విగ్రహాన్ని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కుర్వ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజాం కాలంలో దొరల అరాచకాలకు, సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, జిల్లా కుర్వ సంఘం అధ్యక్షుడు సుధ నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరతో పాటు ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబద్ధతకు న్యాయం – ఏఎస్ఐ నుంచి ఎస్సైగా మొయిజుద్దీన్‌కు పదోన్నతి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ మొయిజుద్దీన్ ఏఎస్ఐ నుంచి ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరవత్ జానకి ఆయనకు పదోన్నతి చిహ్నాన్ని తన చేతుల మీదుగా బహుకరించారు. మొయిజుద్దీన్ 1989లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కానిస్టేబుల్‌గా పోలీసు సేవలో చేరి, అలంపూర్, తిమ్మాజిపేట్, జడ్చర్ల, పెద్దకొత్తపల్లి, కోస్గి పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు



నిర్వహించారు. అనంతరం 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2018లో ఏఎస్ఐగా పదోన్నతులు పొందారు. డిసీఆర్ బీ, సీసీఎస్ మహబూబ్‌నగర్, హన్వాడ, ట్రాఫిక్ విభాగాల్లో సేవలందించి, ప్రస్తుతం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. తన విశిష్ట సేవలకు గాను ఇప్పటివరకు 70 కాష్ రివార్డులు, 18 జీ ఎస్ ఇ లు, 12 ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 2013లో సేవా పతకం, 2017లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీస్ పతకం, 2019లో ఉత్తమ పోలీస్ పతకం, 2025లో ఐ పిఎం మెడల్‌ను పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, మొయిజుద్దీన్ క్రమశిక్షణ, అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత ప్రశంసనీయం అని అన్నారు. ఈ పదోన్నతి ఆయన దీర్ఘకాల సేవలకు లభించిన గౌరవమని అభినందించారు. పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని సూచించారు.

# ఎండలో సేవలకు తోడుగా సేవా హస్తం

## – ట్రాఫిక్ పోలీసులకు చల్లని నీటి బాటిల్స్ పంపిణీ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి బ్యూరో): ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చల్లని నీటి బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రతిరోజూ తీవ్ర ఎండలో పనిచేస్తున్న సిబ్బంది తమ వద్ద చల్లని నీరు నిల్వ ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రతినిత్యం విధుల్లో ఉన్న



సమయంలో ఉపయోగించుకునేందుకు ట్రాఫిక్ సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బంది డాక్టర్ మధుసూదన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

# "అంజన్న చెంతన .. జయంతి ఉత్సవాలు"

## - మద్దిమడుగు ఆలయంలో ప్రత్యేక పూజలు గావించిన

## -- జిబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గువ్వల అమల

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగు గ్రామంలో స్వయంభుగా వెలిసిన.. శ్రీ ప్రబ్బతి ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం బిజెపి శ్రేణులతో కలిసి ఆలయం వద్ద సందర్శించి, ప్రత్యేక పూజలు గువ్వల అమల గావించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సతీమణి అమలకు అర్చకులు సత్కరించారు. ఈ సందర్భంగా గువ్వల గువ్వల అమల మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయం వద్ద సందర్శించి, పూజలు గావించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు మద్దిమడుగు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ, అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బిజెపి మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యకు నూతన చిరునామా

## – మహబూబ్‌నగర్‌లో 'ది మాస్టర్‌మైండ్స్ స్కూల్' ఘన ప్రారంభం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ పట్టణంలోని మర్లు క్రిస్టియన్‌పల్లి రోడ్‌లో, మహాలక్ష్మి టవర్స్ ఎదురుగా ఉన్న 'ది మాస్టర్‌మైండ్స్ స్కూల్' ఘనంగా ప్రారంభించబడింది. ఈ విద్యాసంస్థను చైర్మన్ డా. రాజు సంగాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ తాఖీద్దీన్, ఎన్.పి. వెంకటేష్, కార్పొరేటర్ లు మహ్మద్ సల్మాన్, శబ్బీర్, ఎం ఐ ఎం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ హాది, నాయకులు మహ్మద్ జహంగీర్, మహ్మద్ సాదాతుల్లా, మహ్మద్ అబ్దుల్ రహేల్ సలీమ్, మహ్మద్ ఫరూక్, బీఆర్ఎస్ నాయకుడు యండి రఫీఫుల్ల భేగ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాద్‌నగర్, కొస్గి, దేవరకద్ర బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, అకాడమిక్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని స్కూల్ ప్రత్యేకతలపై ఆసక్తి కనబరిచారు. చైర్మన్ మాట్లాడుతూ, తమ ప్రత్యేక



సిగ్నేచర్ ప్రోగ్రామ్‌ల ద్వారా మహబూబ్‌నగర్ విద్యా రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుడతామని తెలిపారు. కరస్పాండెంట్ ముహమ్మద్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసే నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# విజన్ 2047తో మహబూబ్‌నగర్‌కు మౌలిక సదుపాయాల మహాప్రణాళిక

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ పట్టణాన్ని భవిష్యత్తులో సమగ్ర, ప్రణాళికాబద్ధమైన నగరంగా తీర్చిదిద్దే




దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాలు మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు, ట్రిపుల్ ఐటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త విద్యాసంస్థలతో ఇతర జిల్లాల నుంచి విద్యార్థుల రాక పెరిగి, రెంటల్ హౌసింగ్, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేశామని, దీని ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక నిధులు లభించే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం పట్టణ జనాభా 3.30 లక్షలుగా ఉండగా, 2047 నాటికి 5 లక్షలకు పెరిగే అవకాశముందని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ₹220 కోట్లతో వాటర్ ఆగ్మెంటేషన్ స్కీమ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 14 రిజర్వాయర్లు, 18.6 మిలియన్ లీటర్ల అదనపు నిల్వ సామర్థ్యం, 40 కిలోమీటర్ల ఫీడర్ పైప్లైన్లు, 209 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో 60 ఏం ఎల్ డి నీటి సరఫరా లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ కోసం ₹600 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని, ఇది పూర్తైతే పట్టణానికి దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని అన్నారు. అలాగే రింగ్ రోడ్డు, నేషనల్ హైవే కనెక్టివిటీ, బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే అనుసంధానం, ఎకనామిక్ కారిడార్ అభివృద్ధితో మహబూబ్‌నగర్‌ను లాజిస్టిక్స్, ఇండస్ట్రియల్, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాజెక్టులకు భూసేకరణ అవసరం ఉన్నందున ప్రజలు సహకరించాలని కోరుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ఎస్. శేఖర, పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, విట్టల్ రెడ్డి, యాదగిరి, నాయకులు శాంతన్న యాదవ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వ్యవస్థను భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ కాదా..!

## - పంచాయతీలను అప్పుల ఊబిలోకి నెట్టింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం..

## - ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్: కాంగ్రెస్ నేతల మండిపాటు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): గ్రామ స్వరాజ్యం, గ్రామ వ్యవస్థ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేసిందని, గ్రామ వ్యవస్థను భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్




పార్టీయేనని కాంగ్రెస్ జిల్లా నాయకులు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవంద, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ సాగర్, జిల్లా కార్యదర్శి బి.కృష్ణ లు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, గ్రామపంచాయతీలకు రూ.20 లక్షల నిధులు ఇస్తామని ప్రకటించి క్షేత్రస్థాయిలో బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులు అప్పుల్లో కూరుకు పోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. పత్రికల్లో సర్పంచ్ కుటుంబాలు ఇబ్బందులు పడిన ఘటనలు వెలుగుచూసిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను మళ్లించి, సర్పంచులను అప్పుల పాల్జేసి గ్రామ వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీల భూములను ఆక్రమించిన ఘటనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని, రూ.8 లక్షల కోట్ల అప్పుతో తెలంగాణను సంక్షోభంలోకి నెట్టిందీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. అలాంటి పార్టీని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. రైతులను రాజులుగా నిలబెట్టిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను గుర్తుచేస్తూ, రైతులకు ఉచిత విద్యుత్ అందించిన తొలి నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో యువత క్రీడలకు, విద్యార్థులు చదువులకు దూరమయ్యారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీల కంటే మెరుగైన కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు మంచి పనులను విస్మరించి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలను మానుకుని ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు.

# వృషభరాజుల బల ప్రదర్శనలో ఎంవీఎస్ఆర్ బుల్స్‌కు మొదటి బహుమతి

వడ్డేపల్లి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి): వడ్డేపల్లి మండలం, కొంకల గ్రామంలో శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి కళ్యాణం,రథోత్సవ జాతర సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వృషభరాజుల బల ప్రదర్శన పోటీల్లో ఎంవీఎస్ఆర్ బుల్స్ విజయం సాధించింది.మార్తాల వెంకట సుబ్బారెడ్డి (రంగసాయిపల్లి,వైఎస్ఆర్ కడప జిల్లా)కి చెందిన ఎంవీఎస్ఆర్ బుల్స్‌కు మొదటి బహుమతిగా రూ.60,000 నగదు ప్రదానం చేసినట్లు రెడ్ల కమిటీ సంఘం సభ్యులు తెలిపారు.విజేతలకు రెడ్ల సంఘం సభ్యులు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ బి.నాగేశ్వర్ రెడ్డి, సూర్య



ప్రతాప్ రెడ్డి,కొంకల సర్పంచ్ జ్యోతి వరద రాజు,ఉప సర్పంచ్ సంజీవ,బంగారు మహేశ్వర్ రెడ్డి,కె.క్రిష్టారెడ్డి,మస్కా శరవణ,ఆంజనేయులు గౌడ్,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజలు నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని బీసీ



సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ కొనియాడారు. శుక్రవారం ఐడీఓసీ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కొమురయ్య త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో జిల్లా భారీ పురోగతి- 21వ,స్థానం నుంచి 3వ,స్థానానికి ఎదుగుదల

గద్వాల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో జిల్లా విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో,ఇటీవల చేపట్టిన స్పష్టమైన కార్యాచరణ,సమర్థవంతమైన పర్యవేక్షణ ఫలితంగానే ఈ విజయాన్ని సాధించామని పేర్కొన్నారు.వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా



గుర్తించి,వాటిని వేగంగా సరిదిద్దేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న చర్యల కారణంగా ఎస్ఐఆర్‌లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు వివరించారు. సూపర్వైజర్లు,బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ పురోగతి శాతం 63 నుంచి 74 శాతానికి పెరిగిందని తెలిపారు.ఫలితంగా 27-02-2026 నాటికి రాష్ట్ర స్థాయిలో 21వ స్థానంలో ఉన్న జిల్లా,31-03-2026 నాటికి మూడవ స్థానానికి చేరుకుందని చెప్పారు.తక్కువ సమయంలో సాధించిన ఈ పురోగతి విశేషమని కలెక్టర్ పేర్కొన్నారు.నిరంతర సమీక్షలు,సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు,మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం,రాజకీయ ప్రతినిధులు,సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయం పెరిగి పారదర్శకతతో ముందుకెళ్లినట్లు వివరించారు.మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని,ఇదే క్రమశిక్షణ,సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించి,త్వరలోనే రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని అధికారులకు,సిబ్బందికి కలెక్టర్ పిలుపునిచ్చారు.

# చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తేజశ్రీ తల్లిదండ్రులను పరామర్శించడం జరిగింది

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం పసి రెడి గ్రామంలో సంచలనం సృష్టించిన చిన్నారి తేజశ్రీ తల్లిదండ్రులను పరామర్శించడం జరిగింది. చేయూత స్వచ్ఛంద సంస్థ బృందం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఘాతకానికి పాల్పడ్డ నిందితులను శిక్షించాలని ఎంతటి వారైనా సరే చట్టం ముందు నిలబెట్టాలని వారు ప్రభుత్వాన్ని



పోలీసులను డిమాండ్ చేశారు, అలాగే స్వచ్ఛంద సంస్థ తరఫున మీకు ఎల్లవేళలా మద్దతు ఉంటుందని మీకు ఏ కష్టం వచ్చినా మేము ఉంటామని మీ తరఫున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారికి ధైర్యాన్ని ఇచ్చారు, ఇప్పటికే 48 గంటలు గడిచిపోతున్న నిందితున్ని పట్టుకోవడంలో జాప్యం జరగడం తీవ్ర అన్యాయమని, ఒకవేళ ఇంకొక్క 24 గంటల్లో నిందితులను పట్టికోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని , ప్రభుత్వం తేజశ్రీ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు, ఏదేమైనా ఒక అభం శుభం తెలియని చిన్నారిని చంపిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇలాంటి నేరాలు మరి ఎవరు చేయని విధంగా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని పోలీసులను వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ మరియు ప్రధాన కార్యదర్శి మాధవ్ మరియు కుల నిర్మాణ పోరాట సమితి నర్సింలు మరియు చేయూత స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు సోఫీ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**పలిమెల ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన తిప్పన పేల్లి రమేష్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం విదితమే కాగా వారి కుటుంబాన్ని మండల బిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. సర్వాయి పేట గ్రామానికి చెందిన తిప్పిన పెల్లి రమేష్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం విదితమే కాగా వారి కుటుంబానికి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆలం సత్యనారాయణ మరియు మండలం యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మృతుని భార్య సమ్మక్క కు 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందించి మృతుని కుటుంబానికి ఆపదలో ఆదుకుంటామని భరోసాగా కల్పించడం తో పాటు మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పేట గ్రామశాఖ అధ్యక్షులు సప్పిడి మాంతయ్య, కల్గురి వెంకట్, లంగారి లక్ష్మయ్య, దుర్గం నల్లగొండ, కుమ్మరి మహేష్, తిప్పనపల్లి రవీందర్, సప్పిడి యేసయ్య, జనగాం రామ్మూర్తి, కల్గురి సాగర్, జనగాం సమ్మయ్య, తిప్పనపల్లి రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి కరెంట్ కట్

**చెన్నారావుపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల పరిధి సెక్షన్ లోని ఉప్పరపల్లి సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతుల కారణంగా కోనాపురం లింగాపురం ఉప్పరపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయా గ్రామాల ప్రజలు సహకరించగలరని ఏఈ సంపత్ కోరారు.

## శ్మశాన వాటికలో నూతన బోర్ మోటార్ ఏర్పాటు



**చెన్నారావుపేట ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో శ్మశాన వాటికలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ శుక్రవారం శ్మశాన వాటిక వద్ద నూతనంగా బోర్ ప్రెస్సింగ్ చేయించి, కొత్త మోటార్‌ను బిగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని వైకుంఠధామానికి వచ్చే వారికి నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత బోర్ మరమ్మతులకు గురికావడంతో వెంటనే స్పందించి కొత్త మోటార్ వేయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డు సభ్యులు మరపల వీరాస్వామి, గుర్రం రవి, టేకుల స్వామి, కుండే శ్రీశైలం, బర్ల యాకయ్య, కుండే భద్రయ్య, గోపగాని వేణు, కుండే కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో సమస్యల పరిష్కారానికి వార్డుసభ

**– 42వ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమానంగా అమలు చేస్తున్నదని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం 42 వడివిజన్ రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన వార్డు (గ్రామ) సభ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ డివిజన్లో ఇప్పటివరకు 166 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం జరిగినదని, ఇంకా మంజూరు అయ్యేటివి ఉన్నాయని, అంతేకాకుండా 1304 మంది వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లను అప్రూవల్ చేయించి పెట్టామని త్వరలోనే ప్రభుత్వం వాటిని మంజూరు చేస్తుందని అన్నారు. మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి ల సహకారంతో అభివృద్ధి విషయంలో డివిజన్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు దాదాపు పూర్తి చేయించడం జరిగినదని తెలిపారు. మిగిలిన పనులను పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ వార్డు సభలో డివిజన్ అధికారి మధు, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దామెరకొండ కర్ణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, స్థానిక పెద్దలు ముత్తినేని రామ మూర్తి, బోలుగొద్దు అనిల్, పాలకుర్తి సుమన్, ఆవునురి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, కర్ర కుమార్, జింక రమేష్, పాల రంజిత్, సయ్యద్ బషీర్, మును కుంట్ల చంద్రమౌళి, వనం వేణు, బండ్ల ప్రవీణ్, కంచ మల్లయ్య, మునుకుట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, అంబటి రమ, శానిటరీ జవాన్లు అశోక్, ప్రణీత్ లతో పాటు మెప్మాకు చెందిన ఆర్పిలు, ఓబిలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, విద్యుత్ సిబ్బంది మరియు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలికి అండగా పదో తరగతి మిత్రబృందం

**– చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.**

**– ఆర్థిక సహాయంగా రూ. 25,500 అందజేత**



**చెన్నారావుపేట ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** ఆర్థిక ఇబ్బందులతో తనువు చాలించిన స్నేహితురాలి కుటుంబానికి మేమున్నామంటూ చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కోరే రజిత భర్త శ్రీనివాస్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులు తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద వార్త తెలుసుకున్న రజిత చిన్ననాటి స్నేహితులు 2006-2007 పదవ తరగతి బ్యాచ్ స్పందించారు. కష్టాల్లో ఉన్న తమ స్నేహితురాలిని ఆదుకోవాలని నిర్ణయించుకున్న మిత్రబృందం, తమ వంతుగా 25,500 రూపాయల నగదును సేకరించి శుక్రవారం బాధితురాలికి అందజేశారు. మృతుడు శ్రీనివాస్‌కు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె ప్రస్తుతం పదవ తరగతి పూర్తి చేసుకోగా ఆమె పైచదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను తామే భరిస్తామని మిత్రబృందం ఈ సందర్భంగా హామీ ఇచ్చింది. రజితకు మనోధైర్యాన్ని కల్పిస్తూ భవిష్యత్తులోనూ అండగా ఉంటామని స్నేహితులు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, సింగారపు సునీల్, మండ విక్రమ్, నాగరాజు, షేక్ ఇమామ్, గొట్టే రాజేందర్, దామోదర చారి, రజిని, శిరీష, స్వరూప, రజిత, నాగవేణి, రమ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాపై ఆందోళన

**భూములను రక్షించాలని**
**సిపిఐ జాతీయ కమిషన్ అధ్యక్షునికి వినతి**



**హసన్‌పర్తి, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వానికి చెందిన అంగడి స్థలం, చేపల కేంద్రం భూములు భూ కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సిపిఐ జాతీయ నియంత్రణ కమిషన్ అధ్యక్షుడు కె. నారాయణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబరు 246/1లో 12 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో చేపల బావి, కలగిరి బంగ్లా ఉండేవని తెలిపారు. రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై భూ కబ్జాదారులు ఈ భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అలాగే సర్వే నంబరు 316లో సుమారు 4 ఎకరాల 16 గుంటల విస్తీర్ణం గల అంగడి స్థలాన్ని 1970లో గ్రామపంచాయతీ అప్పటి యజమాని నుండి చెల్లింపులు చేసి స్వాధీనం చేసుకుందని వివరించారు. 1973 నుంచి అక్కడ అంగడి కొనసాగుతూ వచ్చిందన్నారు. అయితే పహాణి నమోదు ప్రకారం ప్రభుత్వ అంగడి భూమిగా ఉండగా, 2022లో ధరణి విధానం లోపాలను ఉపయోగించుకుని వారసులు అక్రమంగా పట్టా పొందినట్లు తెలిపారు. ఆ స్థలంలో ప్రభుత్వ పశువైద్యశాల, పాఠశాల ఆటస్థలం ఏర్పాటు చేసినప్పటికీ స్థానికులతో కలిసి కబ్జాదారులు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ రికార్డుల్లో గ్రామపంచాయతీ పేరుతో ఉన్న భూమిని అక్రమంగా పట్టా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, భూమిని తిరిగి ప్రభుత్వంగా గుర్తించి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మార్వో, ఆర్డీవో, కమిషనర్, కలెక్టర్, ముఖ్యమంత్రి శిబిర కార్యాలయాలకు కూడా వినతులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యపై త్వరగా చర్యలు తీసుకోకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ భూములను పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తాక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సీనియర్ నాయకుడు మోతెలింగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బ తీయొద్దు

- రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి
- రూ.105 కోట్ల టెండర్ రద్దుతో చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోతుంది



**నర్సంపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ఏటా టెస్కో (తెలంగాణ చేనేత సహకార సంఘం)కు ఇచ్చే ఆర్డర్లను రద్దు చేయడం సమంజసం కాదని రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 2026-27 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు యూనిఫామ్ తయారీ కోసం టెస్కోకు ఇచ్చే రూ.105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేయడం అంటే చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బ కొట్టడమే అని పేర్కొన్నారు. అలాగే వివిధ సంక్షేమ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను సైతం ఇవ్వకపోవడంతో చేనేత కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థులకు దుస్తులు కుట్టిచ్చే బాధ్యతను చేనేత సహకార సంఘమే చూస్తుండగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఏటా జనవరిలో వచ్చే ఆర్డర్ ఏప్రిల్ వచ్చినా రాకపోవడంతో కార్మికులు ఆదాయం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే ఆర్డర్లను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాల్లో కార్మికులకు సరైన పని లేక ఆందోళన చెందుతుండగా, ప్రభుత్వం సైతం ఇచ్చే ఆర్డర్లను విరమించుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి టెస్కోకు ఆర్డర్లు ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను చేనేత సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక పురోగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## వైభవంగా హనుమాన్ శిఖర కలశ ప్రతిష్టాపన

**మనుబోతుల కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఆధ్యాత్మిక శోభ**



**నెక్కొండ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ గ్రామ శివారులోని సిక్కుల గురుద్వార ప్రాంగణంలో కొలువైన ఆంజనేయస్వామి ఆలయం శుక్రవారం ఆధ్యాత్మికతతో విరాజిల్లింది. అత్యంత వైభవంగా జరిగిన శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య కన్నుల పండువగా సాగింది. ఈ విశిష్ట కార్యక్రమానికి మండల కేంద్రంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన మనుబోతుల కుటుంబ సభ్యులు భక్తిభావంతో ఆలయ శిఖర కలశాన్ని సమకూర్చడం విశేషం. ఈ మహత్తర క్రతువుకు నెక్కొండకు చెందిన అర్చక పురోహితులు బివిఎన్ శాస్త్రి, వేద జ్యోతిష పండితులు శ్రవణ్ కుమార్ శాస్త్రి, అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ శాస్త్రోక్తంగా సారథ్యం వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛారణలు మారుమోగాయి. గణపతి పూజతో మొదలై పుణ్యాహవాచనం, నవగ్రహ అష్టదిక్పాలక పంచలోకపాలక పూజలు, వాస్తు మండపారాధన వంటి విశేష అర్చనలు శాస్త్రబద్ధంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీ మహాకాళీ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి సమేత గౌరీ మరియు క్షేత్రపాలక పూజలతో పరిసరాలన్నీ దైవచింతనతో పులకించిపోయాయి. ఆవాహిత దేవతలకు భక్తితో హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం అత్యంత వైభవంగా హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాల సాక్షిగా శిఖర కలశాన్ని ప్రతిష్టించి కుంభాభిషేకం గావించారు. కలశోద్వాసన మరియు పండితుల వేద ఆశీర్వచనాలతో ఈ ఆధ్యాత్మిక వేడుక ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా స్వామివారి మాలధారులకు మరియు భక్తులకు భారీ స్థాయిలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో మనుబోతుల పూర్ణచంద్రారెడ్డి విజయలక్ష్మి దంపతులు, మనుబోతుల వీరారెడ్డి రమణారెడ్డి దంపతులతో పాటు నాగేంద్రమ్మ, సిక్కు గురుద్వార ప్రతినిధులు దర్బార్ సింగ్, ప్రేమ్ సింగ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## శివాజీ మహారాజ్ మార్గం యువతకు ప్రేరణ

**– శివాజీ సేనా ప్రతినిధి రావుల నరేష్ – రంగశాయిపేటలో శివాజీ మహారాజ్ వర్ధంతి**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి) :** శివాజీ మహారాజ్ చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుందని శివాజీ సేనా ప్రతినిధి రావుల నరేష్ అన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని శుక్రవారం దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అందులో భాగంగా వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో ఆరెకటిక సంఘం, రంగశాయిపేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావుల్కార్ నరేష్ మాట్లాడుతూ.. 1680లో ఏప్రిల్ 3 నా పరమపదించిన శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకుంటున్నామని అన్నారు. మహారాష్ట్రలోని రాయగఢ్ కోటలో ఉన్న ఆయన సమాధి వద్ద రాజకీయాలకు పార్టీలకు అతీతంగా దేశం భక్తులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యం, నాయకత్వం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్యం సాధన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు శివాజీ మహారాజ్ జీవితం, విలువలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎలా బ్రతుకాలో తండ్రి నేర్పితే ఎలా మరణించాలో కొడుకు శంబాజీ నేర్పించి భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని నాశనం కాకుండా అడ్డుపడిన యోధులకు దేశం ఎప్పుడు రుణ పడే ఉంటుందని అన్నారు. త్వరలోనే శివాజీ, శంబాజీ మహారాజ్ ల విగ్రహాలను ప్రతిష్టించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నవీన్, కొట్టె వినయ్ కుమార్, రావుల సురేష్, మండల మొగిలి, దేవులపల్లి శ్రీనాథ్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, రావుల మహేష్, శివగణేష్, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**వర్ధన్నపేట, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి :** గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకుని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 800 మంది చర్చి సభ్యులకు మజ్జిగ పంపిణీ చేసిన వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి. అనంతరం సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మార్గంలోనే అందరూ నడవవలసిన అవసరం ఉన్నది ఏసుక్రీస్తు మనసు వలె అందరి మనసులు ఉండాలని వారి మాదిరిగా జీవించాలని, ఏసుక్రీస్తు దయవల్ల మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అభివృద్ధి చెందాలని చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎన్ ఐ సి జి ఎస్ చర్చి కోసం పాలిష్ బండ ఇప్పియడం జరిగింది చర్చిలో ఉన్నవారు ఇండ్ల కోసం పింఛన్ల కోసం తమను సంప్రదించాలని మీ అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా మీకు ఏ సాయం కావాలన్నా నిరంతరం అందుబాటులో ఉంటానని చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు చర్చి పనుల విషయములో నా సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ సి జి ఎస్ చర్చి సంఘ పెద్దలు కొండేటి వెంకన్న, కొండేటి కుమారస్వామి, సిలువేరు ఆనందం, గాయల సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగ దామోదర్, ఒకటో డివిజన్ కౌన్సిలర్ బెజ్జం పాపారావు, పన్నెండవ డివిజన్ కౌన్సిలర్ తిరుపతి వాణి కుమారస్వామి సోషల్ మీడియా పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తుమ్మల కుమారస్వామి సోషల్ మీడియా వెలసారపు వెంకట్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో గుడ్ ఫ్రైడే ఆచరణలు భక్తిశ్రద్ధలతో

**సిలువను మోసిన భక్తులు భక్తిశ్రద్ధలతో శోభయాత్ర**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. యేసు క్రీస్తు సిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ ఫాదర్ జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ప్రాంగణం నుంచి సహాయ మాత 14వ స్థలం వరకు వే ఆఫ్ ది క్రాస్ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సిలువను మోస్తూ ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగారు. మార్గమధ్యంలోని ప్రతి స్థలంలో యేసు క్రీస్తు అనుభవించిన బాధలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సహాయ మాత వద్దకు చేరుకుని సమూహంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, సిస్టర్స్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శం**



**హనుమకొండ: ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఆయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసనాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బట్టి శ్యాంప్రసాద్ యాదవ్, బీసీ--ఎస్సీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ప్రొఫెసర్ చిన్న మల్లయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సన్యాసి శ్రీనివాస్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు వేల్పుల రమేష్, కురుమ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచు ప్రభాకర్, దొడ్డి కొమురయ్య కుటుంబ సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ వేడుకలకు మంత్రికి ఆహ్వానం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) :** ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నగరంలోని పోతన నగర్ రోడ్ న్యూ బాబి ఫంక్షన్ హాల్ ఎదురుగా గల పెంతకోస్తు చర్చి లో నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థనలు మరియు వేడుకలకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ను చర్చి సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా 42 డివిజన్ లెనిన్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జిగ తిరుమల్ ఆధ్వర్యంలో చర్చి ప్రతినిధులు మంత్రిని కలసి, ఈస్టర్ పండుగ యొక్క ప్రాధాన్యతను వివరించి, విశేష కార్యక్రమాలకు హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమల్ మాట్లాడుతూ ఈస్టర్ అనేది క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగగా భావించబడుతుందని, యేసుక్రీస్తు పునరుత్థానం గుర్తుగా విశేష ప్రార్థనలు, గీతాలు, ఆధ్యాత్మిక సందేశాలు నిర్వహిస్తామని తెలిపారు. పండుగ రోజున విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేయనున్నారు. సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జాషువా, చర్చి సభ్యులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**– ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు**

**– సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు**



**రాయపర్తి ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి :** తొర్రూరు బాల వికాస సెంటర్‌లోని సన్నూరు గ్రామంలో శుక్ర వారం బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికుల కోసం దాహార్తిని తీర్చేటందుకు చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఎంతో మంది ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడుతుందని వేసవికాలం మూడు నెలలు చలివేంద్రం నడిచేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసామని అన్నారు ఈ సందర్భంగా బాలవికాస సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం రమ, కోఆర్డినేటర్ ఇన్ సరిత ఉపసర్పంచ్ చీకటి కరుణాకర్ వార్డ్ మెంబర్ మనిషా గ్రామ పెద్దలు కారోబార్ బాలవికాస మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూదానోద్యమం వజ్రోత్సవాలకు ఏర్పాట్లు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** పట్టణ కేంద్రంలోని వినోబాజీ ఆశ్రమంలో వెదిరె రామచంద్ర రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఏప్రిల్ 18న జరగనున్న భూదానోద్యమం 75వ వజ్రోత్సవాల ఏర్పాట్లపై చర్చించారు. సీఎం అనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించేందుకు ప్రజాప్రతినిధులను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అదే రోజు రామచంద్రారెడ్డి విగ్రహ ఆవిష్కరణ అనంతరం ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో అధ్యక్షులు పోతగల్ల దానయ్య, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, గౌరవ సలహాదారులు గునిగంటి మల్లేష్, ఉపాధ్యక్షులు కొమ్ము లక్ష్మణ్, ఇబ్రహీంపట్నం అంజయ్య, ప్రధాన కార్యదర్శి కరగల్ల కుమార్, సహాయ కార్యదర్శులు వంగూరి రాజు, చేరాల నరసింహ, కార్యవర్గ సభ్యులు లింగస్వామి, పెద్దల సుధాకర్, మూటపురం రవి, శ్రీనివాస్, పొనమోని సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**మునగాల ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ డా జె సుదర్శనం ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఘనంగా నిర్వహించారు. మునగాలలో ఆర్చి బిషప్ డా జె సుదర్శనం, బరాఖత్ గూడెంలో బిషప్ జె జె. సామ్యూల్ సన్, మాధవరం, రేపాల, సీతానగరం గ్రామాలలో పాస్టర్ ఎం. రాజేష్, తిమ్మారెడ్డిగూడెంలో పాస్టర్ జె. సమూయేలు, తాడ్వాయి ఎం. లూకా ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే గీతాలు, యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సంఘంలోని సంఘపెద్దలు చదివి వినిపించారు. అనంతరం ఆయా సంఘాలలో ఆ సంఘకాపరుల ద్వారా గుడ్ ఫ్రైడే సందేశం అందించారు. ప్రపంచ శాంతి కోసం క్రైస్తవులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సంఘపెద్దలు కె. రాజు, కరుణ, మాధవి, సువార్తమ్మ, అబ్రహాం, విజయమ్మ, మరియమ్మ, యిర్మియా, విక్టోరియమ్మ, జెకర్య, తబిత, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య

- ఘనంగా దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణం నరసింహ కురుమ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ కోసం చేసిన పోరాటం బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సమాజంలో ఆయన పోరాట స్ఫూర్తి జీవితం నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలోనూ దొడ్డి కొమరయ్య పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చునగోని గాలయ్య యాదవ్, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు గణం శివశంకర్, కలకొండ సంజీవ, పల్లె గోపాల్ రెడ్డి, సికిలమెట్ల ప్రభాకర్, బైకని నరేందర్, రహీం షరీఫ్, మందుగుల బాలకృష్ణ, పాశం రాము, గుణిగంటి రాజు, ఈద మల్లయ్య, రాసాల యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**హాలియా,ఏప్రిల్3(ప్రజా జ్యోతి)** హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హాలియా మున్సిపల్ కార్యాలయం అలాగే పట్టణంలోని పలు వార్డులలోయూత్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని శాలువా కప్పి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,ప్రసాద్ నాయక్ మహమ్మద్ మజహర్ మొహీనుద్దీన్,చిట్టిప్రోలు కరుణ సాగర్,అలుగుల రమణారెడ్డి, కుకడాల ఆంజనేయులు,గడ్డం రమణయ్య,నామిని సుధాకర్,గద్దె నాగరాజు,రావుల వెంకటేశ్వర్లు, సైదులు,గౌస్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**నాంపల్లి, ఏప్రిల్ ,03(ప్రజా జ్యోతి):** మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రాపోతు సందీప్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం విషయం తెలుసుకున్న పిఠాపురం జనసేన పార్టీ వారి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రామ్ తాళ్లూరి తో కలిసి బాధిత కుటుంబానికి రాష్ట్ర యువజన నాయకులు, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గోకుల రవీందర్ రెడ్డి రూ. 5లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సత్యనారాయణ పాల్గొన్నారు.

## బరాఖత్ గూడెంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన

- ఇరవై మూడేళ్ల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు
- గత స్మృతులతో ఉత్సహంగా గడిపిన విద్యార్థులు



**మునగాల ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):-** మునగాల మండలం బరాఖత్ గూడెం హైస్కూల్ లో శుక్రవారం 2003-04 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 23 ఏళ్ల క్రితం పాఠశాల లో తాము చదువుకున్న కాలం నాటి విషయాలను గుర్తు చేసుకొని ఆనందోత్సవాల తో గడిపారు. నాడు తమ కు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోళ్ళ మూడి అప్పారావు, విజయ లక్ష్మి, చుండూరు ప్రసాద రావు, గంగయ్య, హమీద్,కెవి, వీరారెడ్డి,రాధ రాణి, పద్మా వతి, కవిత, నాగి రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్ లో ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొలుగురు సైదులు, ధారా పుల్లా రావు, గోదాటి రాజేష్, ఉపేందర్, లింగ రాజు, మోదే శ్రీనివాస్ రావు, బాల సైదా,సునీత, అప్సర్, ఈశ్వరమ్మ, సలీమా, సైదులు, బొడ్డు కృష్ణా, మధు, నాగమణి, నాగేంద్ర ఉన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

- కురుమ సంఘం మండల, పట్టణ అధ్యక్షుడు బండ పర్వతాలు, ఎగిరి శ్రీశైలం



**ఆలేరు ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు మున్సిపల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కురుమ సంఘం పట్టణ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, ఎగిడి శ్రీశైలం హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో పేరపు రాములు, మంగ నరసింహులు, పిక్క శ్రీనివాస్, జూకంటి సంపత్, ఎగిడి రవి, జూకంటి ఉప్పలయ్య, కుల సిద్ధులు ,జల్లి నరసింహులు, శ్రీనివాస్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఎక్కువ ఫలితం తక్కువ

- మాటలు మోసం పనులు శూన్యం
- గ్రామ వార్డు నెంబర్ చిలుకు నీరోష



**ఆలేరు ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి** ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పూర్తిగా విఫలమైందని షారాజీపేట వార్డు నెంబర్ చిలుకు నీరోష అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తానన్న మాట ఎటు పోయింది అన్నారు. బతుకమ్మ చీరలు అందరికీ అందలేదన్నారు. సంఘాలకు రుణాలు కూడా ఇంతవరకు రాలేదన్నారు. ఎన్నికల తర్వాత మౌనం మాత్రమే మిగిలిపోయింది అన్నారు. రైతుల కష్టాలు అలాగే ఉన్నాయన్నారు. యువతకు ఉద్యోగాలు దొరకడం లేదు అని పేర్కొన్నారు. మహిళలకు భద్రత సహాయం తగ్గింది అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసింది ఇదే కాంగ్రెస్ నిజ స్వరూపం. ప్రజలు వీటిని అన్నింటిని చూస్తూ తొందర్లోనే గట్టి సమాధానం ఇస్తారు.

# స్నేహితురాలి కుటుంబానికి చేయూత

- 10,700 ఆర్థిక సాయం అందజేత



**ఆలేరు ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012 బిబి2013వ సంవత్సరం లో 10వ తరగతి చదివిన మా చిన్ననాటి మిత్రులు జంగా ప్రియ వారి అమ్మ ఇటీవల అనారోగ్యంతో జంగా లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తోటి మిత్రురాలినీ పరామర్శించి 10,700 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతీష్ గౌడ్, నర్రా శివాజీ, శ్యామల శ్రీకాంత్, ఏళ్ల క్రాంతి, బి మరి,శ్రీధర్, మద్దూరి ఉమేష్, చిట్టబోయిన ప్రవీణ్,జివాజీ ప్రదీప్, గంగరబోయిన ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

కురుమ సంఘం అధ్యక్షులు వీరస్వామి



**ఆలేరు ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందన పల్లి గ్రామంలో పోరాటయోధుడు అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను శుక్రవారం కురుమ సంఘం అధ్యక్షులు నారీ వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కర్రె సత్తయ్య, మాజీ సర్పంచ్ పండరి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, రాము, సత్యనారాయణ, కృష్ణ , దశరథ, బాలరాజు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేపాల పిహెచ్‌సీలో సురక్షిత ప్రసవం

తల్లి-శిశువు క్షేమం



**మునగాల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** మునగాల మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్ కుమార్ ఒక గర్భిణి మహిళకు సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. జగన్నాథపురం గ్రామానికి చెందిన లక్ష్మీ భవానీకి అకస్మాత్తుగా నొప్పులు రావడంతో గ్రామ ఏఎన్ఎం నర్సమ్మను సంప్రదించారు. వెంటనే ఆమె డాక్టర్‌కు సమాచారం అందించగా, ఆసుపత్రి సిబ్బంది ఏర్పాట్లు చేసి డాక్టర్ వినయ్ కుమార్ సాధారణ (నార్మల్) డెలివరీ చేశారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. కొంతమంది అవగాహన లేక పెద్ద ఆసుపత్రులకు వెళ్లి అవసరం లేకుండా ఆపరేషన్లు చేయించుకుని ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, నర్సింగ్ ఆఫీసర్ సునీత, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, నర్సమ్మ, ఆశ కార్యకర్త భాగ్యలక్ష్మి మరియు పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ సర్కార్ దవాఖానాపై 'నిర్లక్ష్యపు' నీడ







- రోగుల ప్రాణాలతో చెలగాటం!
- సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్య
- 100 పడకల పేరుతో ఆర్భాటం, ఆచరణలో శూన్యం!
- పడకల సంఖ్యపై వీడని గందరగోళం.. - సిబ్బంది కొరతతో కుదేలు.
- రేడియాలజిస్ట్ లేక నిరుపయోగంగా కోట్ల విలువైన స్కానింగ్ యంత్రాలు.
- నిబంధనల ఉల్లంఘన, స్థలదాత ఇచ్చిన భూమి మాయం!

- రోగుల ప్రాణాలతో చెలగాటం!
- సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్య
- 100 పడకల పేరుతో ఆర్భాటం, ఆచరణలో శూన్యం!
- పడకల సంఖ్యపై వీడని గందరగోళం.. - సిబ్బంది కొరతతో కుదేలు.
- రేడియాలజిస్ట్ లేక నిరుపయోగంగా కోట్ల విలువైన స్కానింగ్ యంత్రాలు.
- నిబంధనల ఉల్లంఘన, స్థలదాత ఇచ్చిన భూమి మాయం!

**కోదాడ టౌన్,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆసుపత్రిలో నెలకొన్న దుస్థితిపై మాట్లాడారు. ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రోగులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి స్థాయిని పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు, దానికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించడం లేదని బసవయ్య విమర్శించారు. "11-06-2021 వరకు 15 మంది శానిటేషన్ సిబ్బంది ఉండగా, తప్పుడు లెక్కలతో ఆ సంఖ్యను 7కు తగ్గించారు. ప్రస్తుతం 11 మంది పనిచేస్తుండగా, ప్రభుత్వం కేవలం 7 మందికి మాత్రమే జీతాలు ఇస్తోంది. మిగిలిన వారితో కలిసి ఆ అరకొర జీతాలనే పంచుకుంటూ కార్మికులు అర్ధాకలితో విధులను నిర్వహిస్తున్నారు," అని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు సన్మానాలు చేసిన అధికారులు, వారి పొట్ట కొట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.



**నిరుపయోగంగా కోట్ల విలువైన యంత్రాలు**

ఆసుపత్రిలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ నేటికీ ప్రజలకు అందుబాటులోకి రాలేదు. అలాగే, ఏళ్ల తరబడి అల్ట్రా సౌండ్ మిషన్ ఉన్నా రేడియాలజిస్ట్ లేక అది మూలన పడింది. తాజాగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ పరిస్థితి కూడా అలాగే ఉంది. "ఎం.డి. రేడియాలజిస్ట్ లేకపోవడం వల్ల నిరుపేద రోగులు వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సి వస్తోంది. ఇది కావాలని ప్రైవేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చడానికేనా?" అని బసవయ్య నిలదీశారు. 30 పడకల ఆసుపత్రికి 16 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, కేవలం 6 గురు మాత్రమే ఉండటం శోచనీయమన్నారు. ప్రస్తుత ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ పి. దశరథ పై బసవయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. "సూపర్డెంట్ హోదాకు కావాల్సిన అర్హతలు లేకపోయినా ఆయనను కొనసాగిస్తున్నారు. ఆయన అక్టోబర్ 23 నుండి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆసుపత్రిలో ఐపి, ఓపి సంఖ్య దారుణంగా పడిపోయింది. నైట్ డ్యూటీలు చేయకపోవడం, ఓపి చూడకపోవడం వంటి అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని" ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నిబంధనలకు పాతర.. భూమి ఆక్రమణ!**

స్థలదాత ఆసుపత్రి కోసం ఇచ్చిన 2 ఎకరాల భూమిలో 15 గుంటలు తక్కువగా ఉన్నట్లు నివేదికలు వచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని బసవయ్య ఆరోపించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఫైర్ సేఫ్టీ, సెట్ బ్యాక్, పార్కింగ్ వంటి కనీస నిబంధనలను కాంట్రాక్టర్ తుంగలో తొక్కారని, ఆసుపత్రి దారులను మట్టితో మూసివేసి రోగులను ఇబ్బంది పెడుతున్నారని దుయ్యబట్టారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిని ప్రక్షాళన చేయాలని బసవయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### గంగారం తండా
## జిపి అభివృద్ధి కొరకు సంగీత దిలీప్




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 3** ఇందల్వాయి మండల కేంద్రంలో గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది మండల ప్రత్యేక అధికారి కిషన్ ముఖ్యఅతిథిగా గ్రామ సభకు హాజరై గ్రామ ప్రజలందరికీ సంక్షేమ పథకాలను గురించి వివరించారు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినవారు త్వరగా పూర్తి చేయాలని కిషన్ అన్నారు నూతనంగా రాబోయే లీస్టును కూడా దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు నూతన గ్రామపంచాయతీ నిర్మాణం పనులు అందరం కలిసి త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన అన్నారు అందరం కలిసి గంగారం తండా జిపిని అభివృద్ధి చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిపిఓ ప్రమోద్ సర్పంచ్ సంగీత దిలీప్, ఉప సర్పంచ్ ధూమ. వాడు మెంబర్లు గణేష్ బాబులాల్ బుజ్జి మమత సుధారాణి. అంగన్వాడీ టీచర్ శారద ఆశా వర్కర్ జ్యోతి. సీఏ రాధిక. గ్రామ పెద్ద మనుషులు తాజుద్దీన్.. పాషా.కరీం. ఆ బీబ్. మందుల గంగాధర్ ముత్యం మేదరి గంగాధర్ జనార్ధన్ గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు

### తిరుమన్‌పల్లి
## ఆయిల్ ఫామ్ రైతును సన్మానించిన రైతులు



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఏప్రిల్.3** ఇంగల్వాయి మండల కేంద్రంలోని తిరుమన్ పల్లి లో ప్రజా పాలన కార్యక్రమం గ్రామ జీవితాన్ని అద్దంలా ప్రతిబింబించిన వేదికగా నిలిచింది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పనితీరును మాత్రమే కాకుండా. గ్రామంలో ప్రతి చిన్న అంశం నుంచి పెద్ద అభివృద్ధి పనులు వరకు అధికారుల సమక్షంలో బహిరంగంగా చర్చకు వచ్చింది. స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు నుంచి పింఛన్ల వరకు. ఇప్పటికే జరిగిన పనుల నుంచి రాబోయే ప్రణాళికల వరకు ప్రతి అంశాన్ని ప్రజల ముందు ఉంచారు. గ్రామ ప్రజలు మాటకు ప్రాధాన్యం ఇస్తూ. వారి సమస్యలను అక్కడికక్కడే వినిపించుకుని పరిష్కార దిశగా అడుగులు వేస్తామని అధికారులు స్పష్టం చేశారు. గ్రామ యోగక్షమాలపై పారదర్శకంగా చర్చించబడిన ఈ కార్యక్రమం పాలనను ప్రజలు ముందుకు తీసుకువచ్చిన అరుదైన ప్రయత్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ ఉపసర్పంచ్ రవి పాలకవర్గం గ్రామ వి డి సి కార్యదర్శి కారోబార్ అధికారులు పాల్గొన్నారు

## ధర్పల్లిలో దొడ్డి కొమరయ్య 99వ జయంతి ఉత్సవాలు



**ధర్పల్లి: ఏప్రిల్/ 3 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు. 1946 జూలై 4న నిజాం రాజ్యంలో దేశముఖ్‌లు, జమీందారుల అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొని, తన ప్రాణాలను అర్పించాడు. ఈ ఉద్యమం తెలంగాణ ప్రజలలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిల్చిందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేశ్వర్ అన్నారు. దొడ్డి కొమరయ్య జీవితం, పోరాటం, త్యాగం నేటి తరానికి మార్గదర్శిగా నిలుస్తోంది. ఆయన పోరాట పటిమను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి అని ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు జిర్ర మైపాల్ పాల్ యాదవ్ అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు దొడ్డి కొమరయ్య ఫోటోకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పాలెం రాజేశ్వర్ పాల్గొన్నారు. ధర్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో పాలెం గణేష్, జిర్ర రాజేందర్, జిర్ర రాజ్ కుమార్, మాసూరి మహేష్, జీర్రా రంజిత్, గంగాధర్, మల్లయ్య, రమేష్, సాయిలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

### రేషన్ షాప్ ప్రారంభించిన
## ఆర్డిఓ రాజేందర కుమార్




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 3** ఇందల్వాయి మండలంలోని గ్రూప్ల నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాప్ సౌకర్యం కల్పనపై శుభవార్త వెలువడింది. గతంలో తాండవాసులు తమకు అవసరమైన రేషన్ సరుకుల కోసం గన్నారం గ్రామంలోని రేషన్ షాప్కు వెళ్లవలసి వచ్చేది దీంతో వారికి ప్రయాణ సౌకర్యాలు సమయము నష్టం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను గుర్తించిన ఆర్డీవో రాజేంద్రకుమార్ తహసిల్దార్ బాలయ్య చర్యలు తీసుకొని తండా ప్రజలకు సౌకర్యం ఉండే విధంగా తాండలోనే కొత్త రేషన్ షాప్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. ఈ నిర్ణయం గ్రామ ప్రజలకు ఎంతో ఉప సమానం కలిగించింది. ఈ కొత్త రేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన కార్యక్రమంలో డీలర్ వేణు జిపిఓ ప్రమోద్ కుమార్ గ్రామ పెద్దలు స్థానికులు గ్రామ ప్రజలు పాల్గొని ఈ సందర్భంగా వారు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తండాలోనే రేషన్ సదుపాయం అందుబాటులోకి రావడంతో ఇకపై ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా సుల్భవంగా తమకు కావలసిన సరుకులను పొందగలరని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

## చెంగల జోసెఫ్ పాస్టర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు




**ధర్పల్లి :ఏప్రిల్/ 3 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండలం మైలారంలో ఎల్ సి సి చర్చ్ మినిస్ట్రీ అధినేత డా.చెంగల జోసెఫ్ పాస్టర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు సోదరులు, సోదరిమనులు పెద్ద సంఖ్యలో జరుపుకున్నారు. ఈ గుడ్ ఫ్రైడే అనేది యేసు క్రీస్తు సిలువ వేయబడిన రోజును గుర్తుచేసుకునే క్రైస్తవుల పవిత్ర దినంగా క్రైస్తవులు జరుపుకునే రోజు, ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారాన్ని గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారు. మానవాళి పాపాల కోసం యేసు తన ప్రాణాలను త్యాగం చేసిన రోజని, ఆయన చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకొని ప్రత్యేక ప్రార్థనలతో దేవుడిని ఆరాధిస్తారు. యేసు క్రీస్తు కల్వరి కొండపై సిలువపై మరణించి, మానవాళికి విముక్తి కల్పించారని నమ్ముతారు. క్రైస్తవులు ఈరోజు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాసాలు పాటిస్తారు. యేసు సిలువ వృత్తాంతాన్ని ప్రసంగాల ద్వారా స్మరించుకుంటారు. ఈ కార్యక్రమంలో మైలారం, దుబ్బాక, కోరట్పల్లి, చల్లగర్గ, రామడుగు, కేశరం నుండి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## శ్రీ భాషిత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**ఆర్మూర్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** ఆర్మూర్ లో ని శ్రీ భాషిత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం రోజు క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ౹ర్రా3 (యూకేజీ) మరియు ఐదవ తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనెలహరి అతిథులుగా బత్నాసె తిరుమల సుమన్ ,( 29 వ వార్డు కౌన్సిలర్ ), అన్నారపు నాగరాజు (బొట్టు రాజు) (23 వ వార్డు కౌన్సిలర్), యాదాద్రి కవితా భాస్కర్ (3 వ వార్డు కౌన్సిలర్ )హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉపన్యాసాలు మరియు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు.శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ వేడుకలు, సంబరాలు అనేవి భారతీయ సంస్కృతి కి వెన్నుముక అని, ప్రతి సందర్భాన్ని ఒక సంబరంగా జరుపుకోవడం ఒక సనాతన ఆనవాయితీగా ఉందని, ఇలాంటి వేడుకలు చిన్నారి విద్యార్థులకు ఎంతో ఉత్సాహం, ఆనందాన్ని కలిగిస్తాయని సుందర్ తెలిపారు.అలాగే ఈ ఆనందానితో విద్యార్థులను విద్య పట్ల ఆసక్తి, శ్రద్ధగా మలచవచ్చని ఆయన తెలిపారు. గొప్ప పాఠశాల అంటేనే విద్యార్థులు ఆనందంగా రావడం అని, కష్టంగా రావడం కాదని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల, చిన్న వయసులోనే క్రమశిక్షణ, విద్య పట్ల ఆసక్తి మరియు సృజనాత్మకత, నిర్మాణాత్మక, విమర్శనాత్మక, పరిశోధనాత్మక మరియు ఉన్నత స్థాయి నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయోగకరమని అన్నారు. పాఠశాలకు సహకరిస్తున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నాణ్యమైన విద్యను అందించడం తో పాటు, అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్రీ భాషిత పాఠశాల కు ఎవరు సాటిరారని, ఈ సంవత్సరం నుండి పాఠశాలలో అధునాతన సైన్స్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్, శ్రీమతి గోనెల హరి మాట్లాడుతూ శ్రీ భాషిత పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రతిభ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల అందిస్తున్న విద్య ఎంతో ప్రశంసనీయం అని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.బత్నాసె తిరుమల సుమన్ అన్నారపు నాగరాజుకవిత భాస్కర్, మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో నే శ్రీ భాషిత పాఠశాల ఒక గొప్ప విద్యా సంస్థగా పేరుగాంచింది. విద్య కోసం నిరంతరం కష్టపడే యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. రానున్న రోజులలో శ్రీ భాషిత పాఠశాల నూతన విద్యా ప్రమాణాలతో నిలవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి స్టేజ్ పై ప్రవేశించడం, వారి ఆట, పాటలు మరియు ఉపన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం, అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, గౌరవ అతిథులు, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, కోర్ కమిటీ మెంబర్స్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కాళ్లు మొక్కిన ఘటన కలకలం.?

### – డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రాజంపేటలో ఉద్రిక్తత




**రాజంపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. తాజాగా విడుదల చేసిన లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు తొలగించారని ఆరోపిస్తూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హైమద్ అనే వ్యక్తి తీవ్ర ఆవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం సంచలనం రేపింది. తనకు అర్హత ఉన్నప్పటికీ ఇల్లు మంజూరు కాలేదని, పలుమార్లు అధికారులను సంప్రదించినా స్పందన రాలేదని ఆయన ఆరోపించాడు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు సుమారు రెండు గంటల పాటు బాధితులు ధర్నా నిర్వహించినప్పటికీ తహసీల్దార్ స్పందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. “పేదల సమస్యలు వినడానికి కూడా బయటకు రాని అధికారులు ఎందుకు?” అంటూ ప్రశ్నించారు. డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే పనులు జరుగుతున్నాయని, ప్రభావశీలులకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. ధర్నా తర్వాత తీవ్ర నిరాశకు గురైన హైమద్ సమీపంలోని సెల్ టవర్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే చేరుకుని చాకచక్యంగా వ్యవహరించి అతనిని కిందికి దించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం హైమద్ తహసీల్దార్ జానకి వద్దకు వెళ్లి కాళ్లు మొక్కి తన సమస్య పరిష్కరించాలని వేడుకోవడం అక్కడ ఉన్న వారిని కలచివేసింది. అయినప్పటికీ స్పష్టమైన హామీ లభించలేదని బాధితుడు వాపోయాడు. “ఈ విషయంపై పై అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించండి” అని చెప్పినట్లు ఆయన పేర్కొన్నాడు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “మాకు ఇలాంటి ఎమ్మార్వో వద్దు” అంటూ బాధితులు నినాదాలు చేశారు. మండలంలో పాలన సక్రమంగా జరుగడం లేదని, సీఎం సూచనలు అమలవడం లేదని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత లేకపోవడం, అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హులైన పేదలకు న్యాయం జరగాలని, లబ్ధిదారుల జాబితాను బహిరంగంగా ప్రకటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన పేదల ఆవేదనకు ప్రతిబింబంగా నిలుస్తూ, అధికార యంత్రాంగం స్పందనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపిస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## అంగన్వాడీ భవనాల కొరత

### – సొంత భవనాల నిర్మాణానికి సర్పంచ్‌కు వినతి



**రాజంపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో భవనాల కొరత తీవ్ర సమస్యగా మారింది. గ్రామంలో మొత్తం ఆరు అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో కేవలం ఒక్కదానికి మాత్రమే సొంత భవనం ఉండగా, మిగిలిన ఐదు కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత తెలిపారు. అంగన్వాడీ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ, అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహించడం రోజురోజుకూ కష్టంగా మారుతోందని, ప్రస్తుతం గ్రామంలో అద్దెకు భవనాలు ఇవ్వడానికి యజమానులు ముందుకు రావడం లేదని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో చిన్నారులకు సరైన వాతావరణంలో సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మిగిలిన ఐదు అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని సర్పంచ్ ద్వారా సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి భవనంతో పాటు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. సర్పంచ్ దుబ్బని శ్రీకాంత స్పందిస్తూ, గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి అంగన్వాడీ కేంద్రాలు మరియు ఇతర అవసరాలకు స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందే అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టేలా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా స్పందిస్తూ, చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలకు తక్షణమే సొంత భవనాలు ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



**రాజంపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లాభపడాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వెంకటేశ్వర శర్మ, స్థానిక రైతులు శ్రీరామ్ సురేష్, నాయిని స్వామి, చింతల సుదర్శన్, జోగిపేట భాస్కర్ రెడ్డి, బూస సింహం, బెస్త చంద్రం, నర్సింలు, రాము, సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**రాజంపేట ఏప్రిల్ 3 ప్రజా (జ్యోతి)** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సహకార అధికారుల ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సహకార సంఘం ప్రత్యేక అధికారి సయ్యద్ మసియోద్దీన్, కార్యదర్శి ఏ.కే. సాయిలు తెలిపారు. సహకార సంఘం పరిధిలోని సంతయిపేట, కొండాపూర్, గుండారం, ఎల్లారెడ్డిపల్లి, సిద్దాపూర్ గ్రామాలలో ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులకు అమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కీసరి కృష్ణ, కాత్రోత్ బద్రు, రామావత్ మేని, అల్లాకొండ గోదావరి, దారావత్ లలిత, కీసరి శంకరవ్వ, బానోత్ లక్ష్మి, దారావత్ రాజు, మారుపాక పూర్ణచందర్ పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచులు వెంకాగౌడ్, బలరాం, జైసింగ్, చిన్న నర్సయ్య, పీర్య, శామయ్య, సునీత, జ్యోతి, మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి సవిత, సహకార సంఘం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

### దొడ్డి కొమురయ్య
## జయంతి ఘనంగా నిర్వహణ



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)** ఐడిఓసి, కామాహరెడ్డిబీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బీ) మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, “దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.”అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ ( ప్రజాజ్యోతి ) 03 ఏప్రిల్ :** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , సంఘ నాయకులు యాదగిరి,తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవు తామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంఘాల ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీతోనే గ్యాస్ కొరత

– పక్క గ్రామాలకు సప్లై ఇస్తూ వాణిజ్య సముదాయాల వద్ద ఎల్పిజి సిలిండర్ రా దర్శనం

– చేగుంట నుంచి కల్లకల్ వరకు భారత్ గ్యాస్ సప్లై చేయడం ఏజెన్సీ నిర్లక్ష్యమా లేక పక్కదారి పడుతున్నాయా

– వంటగ్యాస్ లేక అవస్థలు పడుతున్న మహిళలు





**మనోహరాబాద్, ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలకు భారత్ గ్యాస్ సప్లై ఇస్తూ మరికొన్ని గ్రామాలకు భారత్ గ్యాస్ కొరత విధించడంతో మహిళలు పడరాని అవస్థలు పడుతున్నారు. కళాఖల్ మేజర్ గ్రామపంచాయతీ కావడంతో కొన్ని దుకాణాల వద్ద ఎల్పిజి సిలిండర్లు దర్శనమిస్తున్నాయి. వీటిపై సివిల్ సప్లై అధికారులు నిఘా ఏర్పాటు చేస్తే మహిళలకు గ్యాస్ కొరత లేకుండా ఉ ంటుందని మహిళలు ఆరోపిస్తున్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం ఎక్కువగా కనిపిస్తుంది అని కొన్ని గ్రామాలకు సప్లై చేయడమేంది మరికొన్ని గ్రామాలకు సప్లై చేయకపోవడంతో ఏజెన్సీ పక్కదారి పట్టిస్తున్నాడా అనే అనుమానాలు మహిళలు వ్యక్తం చేస్తున్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ చేగుంట నుంచి అంటే దాదాపు 40 కిలోమీటర్ల నుంచి భారత్ గ్యాస్ సరఫరా చేయాలి ఇందులో ఎప్పుడు గ్యాస్ వస్తుందో ఎప్పుడు వస్తలేదు అని అంశంపై మహిళలు రోజువారిగా ఎదురు చూస్తున్నారు. మూడు రోజుల క్రితం ముప్పిరెడ్డిపల్లి కి వచ్చి భారత్ గ్యాస్ వినియోగదారులకు అందజేయగా పక్క గ్రామమైన కొండాపూర్ కు భారత్ వంట గ్యాస్ నెల రోజులైనా ఇప్పటివరకు రాకపోవడంతో గ్రామంలోని మహిళలు కట్టెలపై మీద వండాల్సి వస్తుందని భారత్ గ్యాస్ ఏజెన్సీ పై మండిపడుతున్నారు. ఉన్న సిలిండర్ లను అమ్ముకోవాలా లేక ఏమి చేయాలో దిక్కుతో స్థితిలో ఉ న్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారత్ గ్యాస్ బుక్ చేసి నిలగడుస్తున్న ఇప్పటివరకు వినియోగదారులకు అందజేయకపోవడం శోచనీయమని గ్యాస్ ఆఫీస్ కి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకుండా సమాధానం లేదని మహిళలు గ్యాస్ ఏజెన్సీ లపై మండిపడుతున్నారు. ఓ పక్క ప్రభుత్వాలు 25 రోజుల తర్వాత ప్రతి గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ అందియాల్సిందే అని చెప్పిన భారత్ గ్యాస్ ఏజెన్సీ మాత్రం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాడని వారిపై సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# మిషన్ భగీరథ నీళ్లలో మట్టి నీళ్లు

– మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్ నుంచి మట్టి నీళ్లు – మిషన్ భగీరథ నీళ్లు వాడకంలో మహిళల ఇబ్బందులు

**మనోహరాబాద్, ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి)** మండలంలోని ఆయా గ్రామాలకు మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా మట్టినిల్లు వస్తున్నాయని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం, ఉదయం మహిళలు లేచి ఇల్లు వాకిలి ఊడ్చి ఇంటి ముంగట ఆకెట్లో నీళు చల్లుదామంటే మట్టి నీళ్లు రావడంతో ఇవేమీ నీలోని ఆశ్చర్యపోయారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి వచ్చే మట్టి నీళ్లతో స్నానాలు చేయలేక పాత్రలు శు భ్రపరచుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడం గమనాహం. మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లను మంచినీళ్లుగా వస్తాయని ఎదురుచూస్తున్న శుక్రవారం వరకు మట్టి నీళ్లే రావటంతో ఈ నీళ్లతో ఏమి చేయాలి ఎలా త్రాగాలి అని కొందరు వాటర్ మాన్ లను మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి మిషన్ భగీరథ మంచినీళ్లుగా వచ్చేటట్లు చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలో ముప్పిరెడ్డిపల్లి, కళ్ళకల్, జీడిపల్లి, మనోహరాబాద్, కూచారం, దండుపల్లి, వంటి గ్రామాలలో మూడు రోజులుగా నీళ్లతో అవస్థలు పడుతున్నామని మహిళలు మండిపడుతున్నారు.

### మిషన్ భగీరథ ఏఈ వివరణ :

ఒకచోట మిషన్ భగీరథ పైప్ లైన్ మార్చడంతో కొద్దిగా మట్టి నీళ్లు గా ఏర్పడే వస్తున్నాయని మిషన్ భగీరథ ఏఈ శ్రీధర్, తెలిపారు. రెండు రోజుల్లో మంచినీళ్లుగా మిషన్ భగీరథ నీళ్ళు వస్తాయని ఆయన తెలిపారు.



# మూల్యాంకన డబ్బులు వెంటనే చెల్లించాలి




**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 03, (ప్రజా జ్యోతి):** గత సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్ష పేపర్ల మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు వెంటనే బకాయిలను విడుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు. 2025లో సిద్దిపేట జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మూల్యాంకనంలో జిల్లావ్యాప్తంగా సుమారు 600 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంవత్సరం గడిచిపోయినా డబ్బులు అందకపోవడం అన్యాయమన్నారు. కొన్ని జిల్లాల్లో చెల్లింపులు జరిగినప్పటికీ సిద్దిపేటలో ఆలస్యం కొనసాగుతుండటంతో, టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్పాట్ కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వెంటనే స్పాట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం పై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్. విజయేందర్ రెడ్డి, నాయకులు ఏ. సత్యనారాయణ, డి. రాములు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 3** ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రైయిలాపూర్ గేటు సమీపాన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే... వెల్మకన్నె గ్రామానికి చెందిన కర్రోళ్ల సుమంత్ (24) నర్సాపూర్ నుండి ద్విచక్ర వాహనంపై కౌడిపల్లి వస్తున్న క్రమంలో రాయిలపూర్ వద్ద జాతీయ రహదారి పక్కన పొలంలో స్తంభానికి ఢీ కొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో వెంటనే హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సుమంత్ మృతి చెందాడు. మృతుడు తల్లి కర్రోళ్ల శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కౌడి పల్లి ఎస్ఐ అమరేందర్ రెడ్డి.

# పారదర్శకంగా ఇసుక సరఫరా

**సిద్దిపేట, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఇసుక సరఫరాను పారదర్శకంగా, సులభంగా అందించేందుకు ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హైమావతి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ విధానం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సహా ఇతరులు సులభంగా ఇసుకను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. వివినియోగదారులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ఇసుకను బుక్ చేసుకోవాలని తెలిపారు. చెల్లింపులు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాల్సి ఉంటుందన్నారు. బుకింగ్ అనంతరం నిర్దిష్ట సమయంలో ఇసుక సరఫరా చేయబడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, వ్యక్తిగత అవసరాలు, ప్రభుత్వ పనుల కోసం కూడా ఇసుక అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇసుకను బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయకుండా, కేవలం ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్ చేయాలని సూచించారు. ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలు ఈ విధానాన్ని వినియోగించుకుని పారదర్శకంగా ఇసుక పొందాలని కోరారు.

# రామనామస్మరణతో ఘనంగా సీతారాముల రథోత్సవం

– పోలీసుల అప్రమత్తతతో ప్రశాంతంగా సాగిన ఉత్సవం







**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03:** తూప్రాన్‌లో శ్రీ సీతారాముల రథోత్సవం ఈసారి భక్తి, సంప్రదాయం, రాజకీయ ఉద్రిక్తతల మధ్య జరిగింది. ఉదయం ప్రారంభం కావాల్సిన కార్యక్రమం ఆలస్యమైనప్పటికీ భక్తుల ఉత్సాహం తగ్గలేదు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయం మార్మోగింది. పుష్పాలతో అలంకరించిన రథంపై స్వామివారిని శోభాయమానంగా ఊరేగించగా, భక్తులు భక్తి పరవశంలో రథాన్ని లాగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రాజకీయ జోక్యం ఉద్రిక్తతకు దారి తీసింది. కొంతమంది ప్రజాప్రతినిధులను పోలీసులు గృహనిర్బంధంలో ఉ ంచడం చర్చనీయాంశమైంది. భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంప్రదాయాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ జోక్యం చేసుకుని ముగ్గురు సీఐలు, ఎస్ఐలు భారీ బందోబస్తుతో, అందరితో చర్చలు జరిపి రథోత్సవాన్ని యథావిధిగా కొనసాగించేలా చేశారు. చివరికి ఆలస్యంగా అయినా రథోత్సవం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ నాయక్, బైరం సత్యలింగం, రాధా శ్రీనివాస్, మునిరాతి లక్ష్మీ, ఐలేని యాదవ్, కోవూరు శ్రీనివాస్ గుప్త, జంగం యాదగిరి, కుక్కల మల్లయ్య, బాధే వాసుదేవ్, రేపల్లె శంకర్, తలారి మల్లేష్, తలారి సత్తయ్య, స్వర్గం వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక దోపిడీకి వ్యతిరేక పోరాటం కొనసాగిస్తాం

– దొడ్డి కొమురయ్య ఆశయాలకు కట్టుబడి ఉంటాం: తాడూరి రవీందర్



**కొమురవెల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడానికి కట్టుబడి ఉండాలని సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు. శుక్రవారం- మండలకేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య పేరు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. 1920లో అప్పటి నల్లగొండ జిల్లా కడవెండి గ్రామంలో జన్మించిన ఆయన, నిజాం పాలనలో సామంతుల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. 1946లో దొరల గుండాల కాల్పుల్లో అమరుడైన దొడ్డి కొమురయ్యను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడిగా గుర్తించాలని అన్నారు. ఆయన మరణంతో ఉ ద్యమం మరింత ఉధృతమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ఆయనకు ఘన నివాళి అని తెలిపారు. యువత ముందుకు వచ్చి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల రవీందర్, గాంధారి శ్రావణ్ చారి, తాడూరి భరత్ కుమార్, పాకనాటి బాలు, తాడూరి రాజు, జాను, అమ్మగారి బాల్ రెడ్డి, తాడూరి సహదేవ్, తాడూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వదంతులను నమ్మవద్దు




**సిద్దిపేట, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట పట్టణంలో ప్రస్తుత పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉందని, శాంతిభద్రతలు పూర్తిగా పోలీసుల నియంత్రణలో ఉ న్నాయని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందస్తు చర్యలతో పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తున్నారన్నారు. దసామాజిక మాధ్యమాలలో వ్యాప్తి చెందుతున్న వదంతులను నమ్మవద్దని హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఏదైనా అనుమానాస్పద సమాచారం గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు , డయల్ 100కు తెలియజేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని కోరారు. సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు అప్రమత్తంగా ఉండి, రెచ్చగొట్టే పోస్టులను అనుమతించవద్దని ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తాం

– నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి





**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 03:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం,మహిళా సంఘ భవనము భూమి పూజ,అలాగే సీసీ రోడ్డు భూమి పూజ, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆవుల రాజి రెడ్డి,అనంతరం రాజి రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని,గ్రామ అభివృద్ధికి తోడు ఉంటానని చెప్పడం జరిగింది,వారి వెంట స్థానిక సర్పంచ్ బుర్ర మురళి గౌడ్,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి,పులుమామిడి నవీన్ గుప్తా,పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,పిల్లుట్ల ఉప్ప సర్పంచ్ గొల్ల స్వామి,పాంబండ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి,గోమరం సర్పంచ్ హేమావతి అంజనేయులు,రూప్ల తండా సర్పంచ్ కిషన్ నాయక్,పెద్దపుల్లీ సతీష్,గొల్ల బిక్షపతి,తలారి హనుమంతు,యూత్ ఉప్ప అధ్యక్షులు గుల్లయిగారు రవి, లచ్చయ్య, దాసరి కృష్ణ గారు,గుల్లయిగారి కిష్టయ్య, సాలె దశరత్, కొత్తపల్లి నాగయ్య, బోను లింగం, పిల్లి సత్తయ్య, పెద్దపుల్లీ రాము, ప్రవీణ్, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# ఆత్మగౌరవానికి ప్రతీక దొడ్డి కొమురయ్య



**సిద్దిపేట రూరల్ , ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి) :** దొడ్డి కొమురయ్య త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని రావూరుకుల గ్రామ సర్పంచ్ బట్టు తిరుపతి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం రావురూకుల గ్రామంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వేట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిరన్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోల్కొండ నాగలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శివకుమార్, కంతుల ప్రకాశ్, బట్టు శ్రీశైలం, బట్టు దేవరాజు, గొర్ల రాజు, గోల్కొండ హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

కొడిమ్యాల, ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి బేతేలు బిలివర్స్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ స్టీఫెన్ యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను గుర్తుచేశారు.ప్రభువైన యేసుక్రీస్తు కల్వరి శిలువలో రక్తం చిందించడం వల్ల సర్వమానవాళికి విమోచనం కలిగిందని పేర్కొన్నారు.అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రార్థనలు చేశారు.

## కల్వకోట లో డ్రైనేజ్ పనులు ప్రారంభం

మేడిపల్లి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలో శుక్రవారం రోజున 8వ వార్డు లో డ్రైనేజ్ పనులు ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిల్ల రమేష్,ఉపసర్పంచ్ అదే రవితేజ,వార్డ్ మెంబర్స్ చంద భూమక్క,నామతాబాద్ నవీన్,ఎల్లా



రాజేష్,ముజ్జు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొబిన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ యూసుఫ్,గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నాసిరకంగా రేషన్ బియ్యంతో జనం పరేషాన్,

నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని కోరుతున్న ప్రజలు,

ఎండపల్లి, ఏప్రిల్ 03,ప్రజా జ్యోతి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో పురుగులు వస్తున్నాయని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్లపల్లి వాసులు మండిపడుతున్నారు,ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో పురుగులు వస్తున్నాయని. ఆ బియ్యం



అన్నం ఎలా తినాలని చర్లపల్లి గ్రామంలో రేషన్ కార్డు లబ్ధి దారులు,అధికారుల తీరుపై మండిపడుతున్నారు, శుక్ర వారం రేషన్ షాపులో పంపిణీ చేస్తున్న కేంద్రం వద్ద రేషన్ తీసుకుంటున్న లబ్ధిదారులు బియ్యాన్ని పరిశీలించి అవాక్కయ్యారు.బియ్యంలో పురుగులు,కొలతల్లో తేడాలు వస్తున్నాయని,ఆరోపిస్తూ,అధికారులు స్పందించి వెంటనే నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయాలని కోరుతున్నారు,

## వివాహానికి ఆర్థిక చేయూత

మేడిపల్లి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెల సుగుణ కుమారుడు నరేష్ – విష్ణుప్రియ వివాహం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా జరిగింది. వివాహానికి ఆర్థిక సహాయం అవసరం ఉందని నరేష్ మిత్రుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అడ్వైజరీ కమిటీ మెంబర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి రూ. 5000/–, అలాగే మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు రూ. 5000/– ఆర్థిక సహాయం అందించారు.



అదేవిధంగా ఏఎంసీ డైరెక్టర్ బలగం రాజేష్ 25 కేజీల బియ్యం, రాజేందర్ మరో 25 కేజీల బియ్యం అందించి వివాహ ఖర్చులకు తోడ్పాటు అందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి సహాయం సమాజంలో ఐక్యతను, మానవత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతు అశోక్, ఉర్మడ్ల హన్మాండ్లు, అంకం శ్రీనివాస్, భూమల్ల మల్లేష్, బద్ది అంజయ్య, మ్యాకల రాజు, మేదరి శ్యాం, మెట్టు ప్రకాష్,సామల్ ఆశన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల వివాదం- సర్పంచ్ భర్తపై దాడి

కొడిమ్యాల, ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి): మండలం అప్పారావుపేట గ్రామంలో అసైన్డ్ భూముల వివాదంలో సర్పంచ్ భర్తపై దాడి ఘటన ఘర్షణకు దారితీసింది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఎన్‌హెచ్–563 సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూములను కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నట్లు గ్రామ ప్రజలు సర్పంచ్ బండ వినీలకు తెలియజేయగా ,దీంతో సర్పంచ్ ప్రభుత్వ సర్వేయర్ ద్వారా భూములను కొలిపించి హద్దులు వేయగా, అది ఇష్టం లేని పూడూరు గ్రామానికి చెందిన బండ ఎల్లారెడ్డి, గౌరాపూర్‌కు చెందిన బండ రవీందర్ రెడ్డి ఈ నెల 2న సర్పంచ్ భర్త బండ నరసింహారెడ్డిపై దాడి చేసి గాయపరచడం జరిగిందని,నర్సింహారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకుంటే తెలంగాణ ఎడారిగా మారుతుంది

- 'రేవంత్ రెడ్డి పోవాలి' అనే పరిస్థితి వచ్చిందని విమర్శ...
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి...

జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్3(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాలలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగి రెండేళ్లు గడిచినా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చి ఏడాది దాటినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని, మొత్తం లక్ష కోట్లు కొట్టుకుపోయాయన్న కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మూడు బ్యారేజీల నిర్మాణ వ్యయం కేవలం రూ. 8 వేల కోట్లు మాత్రమేనని, వాటిని రూ. 500 కోట్లతో పునరుద్ధరించే అవకాశం ఉందని గుర్తు చేశారు. వాతావరణం అనుకూలించకపోతే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని, మేడిగడ్డను పట్టించుకోకపోవడం వల్ల మన నీళ్లు పోలవరం ప్రాజెక్టుకు వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ తలపెట్టిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును రీ–డిజైన్ చేస్తామని ఎన్నికల



ప్రణాళికలో చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు బడ్జెట్‌లో కేవలం రూ. 152 కోట్లు మాత్రమే కేటాయించడం హాస్యాస్పదమన్నారు. గతంలో కెసిఆర్ పోవాలని ప్రజలు కోరుకున్నారని, కానీ ఇప్పుడు రెండేళ్లలోనే 'రేవంత్ రెడ్డి పోవాలి' అనే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రాణహిత జలాల వినియోగంలో ప్రభుత్వం విఫలమవ్వడం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు. తాను ప్రస్తుతం కాంగ్రెస్‌లో లేనని స్పష్టం చేసిన జీవన్ రెడ్డి, ఏ పార్టీలో చేరాలనేది తన అభిమానుల ఆలోచనల మేరకు నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు. తనపై అభిమానం చూపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు."విమర్శ ఒక్కటే జవాబు కాదు.. నిర్మాణాత్మకమైన ఆలోచన కావాలి. మేడిగడ్డను పునరుద్ధరించకపోతే 18 లక్షల ఎకరాల సాగునీరు, హైదరాబాద్ దాహార్తి, పారిశ్రామిక అవసరాలు ప్రశ్నార్థకమవుతాయి." తన సహచరుడు గంగారెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రాకుండా అడ్డుకున్నారని, నామినేటెడ్ పోస్టుల భర్తీలో జాప్యం వెనుక తనను రాజకీయంగా దెబ్బతీసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. తెలంగాణ సమాజం ఈ నిర్లక్ష్యాన్ని క్షమించదని ఆయన హెచ్చరించారు..

## వేములవాడ రూపురేఖలు మార్చడమే లక్ష్యం: పులకం రాజు

వేములవాడ,ఏప్రిల్,3:ప్రజాజ్యోతి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 21వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ నరాల శేఖర్‌తో కలిసి ఆయన స్వయంగా పర్యవేక్షించారు. వార్డులోని మురికి కాల్వలను శుభ్రం చేసే పనులను దగ్గరుండి పరిశీలించిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పనుల నాణ్యతపై కార్మికులకు మరియు మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఎక్కడా మురుగు నీరు నిలవకుండా, దోమల వ్యాప్తి జరగకుండా ముందస్తుగా కాల్వల పూడికతీత పనులు చేస్తున్నట్లు వివరించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రణాళిక ద్వారా క్షేత్రస్థాయి



సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సహకారంతో 21వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వార్డులోని ప్రతి వీధిలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడటమే తమ ప్రాధాన్యత అని, ప్రభుత్వ 'ప్రజాపాలన' లక్ష్యాలకు అనుగుణంగా వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణయే.. యేసుక్రీస్తు జీవిత సందేశం

- గుడ్ ఫ్రై డే వేడుకల్లో పాస్టర్ జోజీ

జమ్మికుంట,ఏప్రిల్03 ( ప్రజాజ్యోతి ) : సమస్త మానవాళికి ప్రేమ పంచాలని, శత్రువుల పట్ల క్షమా గుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు తన త్యాగం ద్వారా మానవాళికి ఇచ్చిన సందేశమని, అందుకే ఈ శుభ దినాన్ని శుభ శుక్రవారంగా చెప్పుకుంటారని పాస్టర్ జోజి అన్నారు. శుక్రవారం జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలో గెత్సమనే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రై డే సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఉదయం నుండి ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు సిలువ వేయబడిన శుక్రవారంగా గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారని వివరించారు. ప్రతీ ఒక్కరూ తోటి వారి పట్ల ప్రేమానురాలతో ఉండాలని, జాలి, దయ, కరుణ అనే మార్గాల్లో పయనించాలని ఏసుక్రీస్తు మానవాళికి దారి చూపించారని తెలిపారు. ప్రపంచానికి



శాంతిని పంచేందుకు ఏసుక్రీస్తు త్యాగం చేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొండయ్య, రామనాథం, మొగిలిలు పాల్గొన్నారు.



## కే డి సి సి బ్యాంక్ మేనేజర్ రఘునాథ్ శర్మ ఘన సన్మానం

ముస్తాబాద్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి ): కే డి సి సి బ్యాంక్ అవునూర్ బ్రాంచ్ మేనేజర్‌గా సేవలందించిన శ్రీ భాయి రఘునాథ్ శర్మ పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, రఘునాథ్ శర్మ సేవలను కొనియాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనేక సంవత్సరాల పాటు నిజాయితీగా, బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు. ఆయన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. తదనంతరం రఘునాథ్ శర్మ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, బ్యాంకు సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శర్మ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి గరుడోత్సవం

గంభీరావుపేట ఏప్రి ల్ 3 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున ఉదయం హోమం , బలిహరణం లో భక్తులు పాల్గొన్నారు, ఎనిమిదవ రోజు స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం నుండి బయలుదేరినస్వామివారిని ఉదయం గరుడ వాహనంపై సీతారామస్వామి ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకొని కట్న కానుకలు సమర్పించుకున్నారు.



ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

రామడుగు, ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి) దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలి వద్ద కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజ– నరేందర్ రెడ్డి,



ఉప సర్పంచ్ నరేష్, కురుమ సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## చెన్న కేశవ స్వామిని దర్శించుకున్న మద్దుల గోపాల్ రెడ్డి

ఎండపల్లి, ఏప్రిల్ 03,ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గోడిసెల పేట గ్రామంలోని చెన్నకేశవ స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ



కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారూ,స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండి స్వామివారి కరుణ కలగాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. దీనికి ముందు ఆలయ ప్రాంగణంలో కలివిడిగా భక్తులతో కలిసి సంభాషించారు వీరి వెంట,గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ ఆలయ కమిటీ చైర్మన్ సబ్బు కేశవ్ ,పాతగూడూర్ సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, పడకల్ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్ మారేడుపల్లి సర్పంచ్ బాలసాని శారద మల్లేష్ గౌడ్ చర్లపల్లి సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి శానబండ సర్పంచ్ గాదం భాస్కర్ సూరారం సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ఎన్నిక



ధర్మారం ఏప్రిల్03(ప్రజా జ్యోతి న్యూస్): మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ధ్యాగేటి రాజేశ్వరి ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన జరుగు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవ వేడుకలకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీలో చైర్మన్ గా కాంపల్లి రాజేశం,వైస్ చైర్మన్ సోగాల వంశీ, ప్రధాన కార్యదర్శి నారా ప్రేమ్ సాగర్,ప్రచార కార్యదర్శి జేరిపోతుల శేఖర్,కోశాధికారి బోల్లి సూర్యచరణ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నిషేదిత పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు

శంకరపట్నం ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో పలు ఫర్టిలైజర్స్



షాపుల్లో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తనిఖీలు చేశారు అత్యంత విషపూరితమైన పారా క్వాటు డైక్లోరైడ్ వాడడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని ఆమె తెలిపారు ఈ మందు ప్రాణాపాయానికి దారితీస్తుందని దీన్ని నిలువ పంపిణీ తయారీ లేదా అమ్మకాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు.

## మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పుణ్య తిథి (వర్ధంతి).

వేములవాడ,ఏప్రిల్,3:ప్రజాజ్యోతి చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3న జరుపుకుంటాము శివాజీ మహారాజ్ ఏప్రిల్ 3 1680 రాయగడ




కోటలో తుది శ్వాస విడిచారు అతను హిందూ సామ్రాజ్య స్థాపకుడు అత్యంత ధైర్య సాహసాలు యోధుడు గొప్ప పరిపాలకుడిగా ప్రజల మనసులో నిలిచిపోయారు ఆయన జీవించిన కాలం లో ఎక్కువ భాగం యుద్ధాలలోనే 27 ఏళ్ల పాటు గడిపాడు హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మరాఠ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ధీరో దాత్తుడు చత్రపతి మూడు వారాలపాటు తీవ్ర జ్వరంతో బాధపడి ఏప్రిల్ 3న 1680లో మధ్యాహ్నం 12 గంటలకు రాయగడ కోటలో స్వర్గస్తులైనారు వారిని జయంతి సందర్భంగా వర్ధంతి సందర్భంగా అందరం నివాళులర్పించి హిందూ ఐక్యత కొరకు కృషి చేసిన నాయకునికి నివాళులర్పిద్దాం

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పలు చర్చిలలో తెల్లవారు జామున నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు కు సంబంధించిన బోధనలు చేశారు. మండల కేంద్రంలో శిలువ యాత్ర ను నిర్వహించారు. క్రీస్తు ను స్మరించుకుంటూ భక్తి పాటలతో మండల కేంద్రంలోని పలు వీధులలో ప్రదర్శన నిర్వహించారు. శిలువ ను మోసేందుకు భక్తులు పోటీ పడ్డారు. మండలం లోని చెరువుమాధారం లో బహిరంగ శిలువ మార్గం ను నిర్వహించారు. మండలం లో గుడ్ ఫ్రైడ్ ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు చర్చి ఫాదర్స్, పాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాలు లేక తెగనమ్ముకుంటున్నాం...!

### ధాన్యం రాశుల వద్ద రైతులు నిరసన





**నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :** ఆరుగాలం పండించిన పంటను కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు తెగనమ్ముకుంటు న్నామని రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలంలోని మంగాపురం తండాలో శుక్రవారం ధాన్యం రాశుల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు వరి కోతలు కోసి ధాన్యం సిద్ధంగా ఉన్నప్పటికీ కేంద్రాలు కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజులుగా ధాన్యం రాశుల వద్ద పడిగాపులు కాస్తున్నామని అగ్రహాం వ్యక్తం చేశారు. చివరకు చేసేది లేక దళారులకు తెగనమ్ముకుంటున్నామని . వాపోయారు. దళారులు చెప్పిందే రేటు... వారి ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వెంటనే ధాన్యం 'కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లేని పక్షంలో ఆందోళన లు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు సక్రియా, భూక్యా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## పర్సా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు

### – సర్పంచ్ బానోతు పద్మావతి వీరభద్రు



**కారేపల్లి, ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామ పంచాయతీ కి పర్సా కుటుంబ సభ్యులు, 4 కుంటల స్థలాన్ని శుక్రవారం పంచాయతీ సర్పంచ్, పాలక వర్గం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ చైర్మన్ సమక్షం లో పంచాయతీ పాలక వర్గానికి,అంగన్వాడీ భవన నిర్మాణ నిమిత్తం పర్సా సూర్యప్రకాష్ రావు ఛాయాదేవి గార్ల జ్ఞాపకార్ధం గా వారి కుమారులు ,మనవడ్లు భూమి ని అందిచారు. ఈ సందర్భం గా సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పర్సా వెంకట సీతారామారావు ,రాధాకిషన్ రావు, హేమచందర్ రావు,సత్యసాయి(లేట్),రాఘవేందర్ రావు,శేషగిరి రావు,భార్గవ్, ప్రకాష్ దత్తు, గార్లకి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దంపతులు బానోత్ పద్మావతి వీరభద్రు ,ఉప సర్పంచ్ మల్లెల పావని , గురవమ్మ తల్లి ఆలయ చైర్మెన్ కంచర్ల శ్రీనివాసరెడ్డి, పూజారి శ్రీను, 4 వ వార్డు మెంబర్ కొప్పుల మమత ,7 వ వార్డు మెంబర్ ధరావత్ లక్ష్మణ్ , గ్రామపెద్దలు సత్తి రెడ్డి, బుడిగ సత్యనారాయణ, పులకాని శ్రీనివాసరెడ్డి, గణపారపు లక్ష్మీనారాయణ, బండారి నాగేష్, నరసింహారావు,బద్రి యాదవ్, తావూర్య, మంగ్లు, వీరు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంబానికి సిద్ధంగా ఉన్న బాబు జగజ్జీవన్ రావు విగ్రహం

### – విచ్చేయనున్న మాజీ శాసన సభ్యులు సండ్ర



**వేంసూర్ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి :** వేంసూరు మండలం లో భరణిపాడు గ్రామంలో బాబు జగజ్జివన్ రావు విగ్రహం ప్రారంబానికి సిద్ధంగా ఉంది మాజీ సర్పంచ్ బోయ ఏసు కృషితో విగ్రహానికి అడుగులు పడ్డాయి దీనిని త్వరగా ఆవిష్కరణ చేయాలని ఉద్దేశం తో పనులు పూర్తి చేసి ఆయన జయంతి రోజున అనగా ఏప్రిల్ 5 తారీకు ఆదివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య చేతులు మీదగా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశారు బాబు జగజ్జివన్ రావు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా పనిచేసి మాజీ ఉప ప్రధానిగా సేవలు అందించారు అంతే కాకుండా దళితుల కోసం ఆయన చాలా చేశారు కాబట్టి ఆయన స్మరించుకోవటమే ఆయనకు ఇస్తున్న నిజమైన నివాళులు అని విగ్రహ దాత మాజీ సర్పంచ్ బోయ ఏసు అన్నారు దీనికి సహకరించి నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చిన మందపాటి మహేశ్వరరెడ్డి, మందపాటి వెంకటరెడ్డి గుడి వెంకటరెడ్డి మరియు స్థలం దాత సింగపోగు రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు

# జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

### – జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి :** జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు. జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించగా ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించి నట్లయింది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# భట్టి విక్రమార్క మల్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

### – మూడు సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి
### – గ్రామంలో 06-04-2026న గొప్ప బహిరంగసభ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా నుండి బహిరంగసభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఒక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 2023 మార్చి 16 వ తేదీన చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' (గ్రావశీజూశ్రీవ'ం మ్ఱతీష్ట్ర) పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో మోదలై ఖమ్మం జిల్లా ఖమ్మం నగరంలో ముగిసిందని ఈ పాదయాత్ర 108 రోజులు 17 జిల్లాలు,36 నియోజకవర్గాలు,750 గ్రామాలమీదుగా 1350 కిలోమీటర్లు అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన ఎండలో , అకాల వర్షాలకు తడుస్తూ కొనసాగించిన పాదయాత్రకు ప్రజాదరణను చూసిన భట్టి విక్రమార్క తన ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయక తెలంగాణ ప్రజల శ్రేయస్సు కొరకు చేసిన పాదయాత్రను నిర్విరామంగా కోనసాగించిన పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో అత్యంత కీలకమైనదని, 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపడంలో ఈ యాత్ర ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు.అదే విధంగా ఈ పాదయాత్రలో భట్టి విక్రమార్క ప్రజలతో,ముఖ్యంగా రైతులు,దళితులు,గిరిజనులతో మమేకమై రాత్రి వేళల్లో గిరిజన తండాల్లో, దళిత వాడల్లో బస చేస్తూ వారి కష్టాలను ఆలకించారని తద్వారా ఏ ఐ సి సి అగ్రనాయకుల మన్ననలు పొంది ఖమ్మం ముగింపు సభలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఘనంగా భట్టి విక్రమార్క ను సత్కరించారని గుర్తు చేశారు. ఈ పాదయాత్ర విజయం కావడం వల్ల తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడమే కాకుండా 2023 ఎన్నికలలో అధికారంలోకి రావడానికి ఒక బలమైన పునాది వేసిందని,ప్రస్తుతం తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మూలమని అన్నారు. కావున ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో 06-04-2026 న జరుగు బహిరంగ సభకు ఖమ్మం జిల్లా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి మూడు (3)సంవత్సరములు నిండిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచినారు.

అనంతరం ఈ ప్రెస్ మీట్ లో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్,అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్,సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,డాక్టర్ కాపా మురళి కృష్ణ, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుమంతల గంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ సమగ్ర చర్యలు

### – పథకాల అమలుతో జీవనోపాధి మెరుగుదల
### – ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి :** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా చేరవేసి వారి జీవనోపాధిని మెరుగుపరచేందుకు ఐటీడీఏలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గ్రూప్-1 శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లు జిల్లాకు రెండు రోజుల పర్యటనకు రావడంతో వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై వివరాలు అందించారు. గిరిజన అభివృద్ధి సంస్థ ఒక మినీ కలెక్టరేట్‌లా పనిచేస్తూ గిరిజనుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, జీపీఎస్ పాఠశాలలు, గురుకులాలలో కలిపి సుమారు 35 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. వారికి నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. కొండరెడ్డి గిరిజన గ్రామాల్లో విద్యా ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలు, డీఈడీ, బీఈడీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, గురుకులాల్లో చదివిన విద్యార్థులు ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు సాధిస్తున్నారని తెలిపారు. క్రీడా పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. జీపీఎస్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల పునాది బలపడేందుకు 'ఉద్దీపక వర్క్‌బుక్' ప్రవేశపెట్టడం వల్ల ఫలితాలు మెరుగుపడ్డాయని, ఈ ఏడాది పదో తరగతిలో 95 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్‌కు దోహదం చేసేలా కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో వైద్య సేవలను బలోపేతం చేస్తూ పీహెచ్‌సీలలో వైద్యులను అందుబాటులో ఉంచుతున్నామని, మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్యం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోడు సాగు చేసే గిరిజన రైతులకు హక్కు పట్టాలు అందజేసినట్లు చెప్పారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా గ్రామాల్లో రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, విద్యార్థులకు అనుకూలంగా తరగతి గదులు, డైనింగ్ హాల్స్, డార్మిటరీలు నిర్మిస్తున్నామని వివరించారు. నిరుద్యోగ గిరిజన యువతకు వైటీసీ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ట్రైకార్ ద్వారా రవాణా వాహనాలు, ఎంఎస్ఎంఈ పథకాల ద్వారా మహిళలకు సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీలు



అందిస్తున్నామని తెలిపారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాలకు మార్కెట్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ కోసం ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేసి పాతకాలపు వస్తువులు, ఆభరణాలు ప్రదర్శిస్తున్నామని, ఇది పర్యాటకులను ఆకర్షిస్తున్నదని తెలిపారు. ఈ మ్యూజియంకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని, రాష్ట్ర స్థాయిలో అవార్డు కూడా లభించిందన్నారు. గిరిజన మహిళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు 'భద్రగిరి మార్ట్' ప్రారంభించామని తెలిపారు. ఇక్కడ స్వచ్ఛమైన ఆర్గానిక్ ఉత్పత్తులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. అనంతరం గ్రూప్-1 శిక్షణార్థులు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. అలాగే తాతగుడి సెంటర్‌లోని గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మార్గదర్శకత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనబి ప్రగతి ప్రణాళికలోనైనా పాల్వంచ బస్టాండ్ బాగుపడేనా?

- గతంలో బస్టాండ్ అభివృద్ధి కోసం మంజూరైన నిధులు ఉన్నట్టా లేనట్టా?
- ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించరుబి
- బస్టాండ్ అభివృద్ధిపై కన్నెత్తి చూడని ఆర్టీసీ అధికారులు
- బస్టాండ్ పై ఎమ్మెల్యే కూనంనేని దృష్టి సారించాలంటున్న ప్రజలు





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి :** గత 50 సంవత్సరాల క్రితం ప్రయాణికుల కోసం నిర్మించిన పాల్వంచ బస్టాండు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు పాల్వంచ బస్టాండ్ అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో బస్టాండ్ కి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, భద్రాచలం పుణ్య క్షేత్రం సమీపంలో ఉన్నందున నిత్యం ప్రతిరోజు పాల్వంచ బస్టాండుకు వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు వేల సంఖ్యలో బస్టాండ్కు వస్తుంటారు, కానీ పాల్వంచ బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు బస్టాండ్ వాతావరణాన్ని చూసి నిరాశకు గురవుతున్నారు, అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన పాల్వంచ బస్టాండు శిథిలావస్థకు చేరడంతో ఇటీవల బస్టాండ్ పై కప్పు నుండి పెచ్చులు పడి ప్రయాణికులు ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా లేకపోలేదు, అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం పాల్వంచ బస్టాండ్ కు వచ్చే ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించకపోవడం శోచనీయం, గత 20 సంవత్సరాల నుండి శాసనసభ్యులుగా పరిపాలన కొనసాగించిన వారు పాల్వంచ బస్టాండ్ అభివృద్ధిపై నిధులు మంజూరయ్యాయని, బస్టాండ్ రూపురేఖలు ఇక మారతాయని చెప్పటమే కానీ అభివృద్ధి చేయటంలో శూన్యమని పాల్వంచ పట్టణ ప్రజలు చర్చించుకుంటు న్నారు, ఇటీవల బస్టాండ్ అభివృద్ధి కోసం మున్సిపల్ కార్యాలయంలో 40 లక్షలకు పైగా మంజూరై ఉన్నా యని, ఆ నిధులతో బస్టాండ్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు ఆదేశించినప్పటికీ నేటి వరకు పాల్వంచ బస్టాండ్ అభివృద్ధిపై ఆర్టీసీ అధికారులు కానీ ,మున్సిపల్ అధికారులు కానీ బస్టాండ్ వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరం, మంజూరైన నిధులు ఉన్నాయా ?లేవా? అనేది కూడా అర్థం కాని పరిస్థితి, మున్సిపల్ అధికారులు, ఆర్టీసీ అధికారుల సమన్వయం లోపంతోనే పాల్వంచ బస్టాండ్‌ను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి, అదేవిధంగా పాల్వంచ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం స్వచ్ఛంద సంస్థల వారు తాగునీరు సౌకర్యం, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసినప్పటికీ అవి కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి, ఇకపోతే ప్రస్తుతం పాల్వంచ బస్టాండ్‌లో



బస్సుల టైమింగ్స్ తెలిపేందుకు కంట్రోలర్ లేకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది, ఇక మరుగుదొడ్ల మాటకొస్తే వాటి వైపు ప్రయాణికులు వెళ్లాలంటేనే ముక్కు మూసుకొని పోవాల్సిందే, లేకపోతే బయట ఖాళీ స్థలంలోనే పురుషులు విసర్జన చేయడం కనిపిస్తుంది, ఇక మహిళలు మాత్రం తప్పని సరి పరిస్థితుల్లో మరుగుదొడ్ల వద్ద ఉన్న సిబ్బందికి డబ్బులు చెల్లించి ముక్కు మూసుకుంటూ బయటికి రావాల్సిన పరిస్థితి నెలకొంది, అక్కడ ఉన్న సిబ్బంది కూడా మద్యం సేవించి ప్రయాణికులతో దురుసుగా మాట్లాడుతూ అధికంగా డబ్బులు చెల్లించాలంటూ ప్రయాణికులతో ఘర్షణలకు దిగుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి, ఇదిలా ఉండగా పాల్వంచ బస్టాండ్‌లో పగలు, రాత్రి వేళల్లో బిక్షాటకులు అక్కడే పడుకుని ఉండటమే కాక భిక్షాటకులు మలవిసర్జన చేస్తుండటంతో బస్టాండ్ కి వచ్చే ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది, ఇక దూర ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకుందామన్న సమయానికి రిజర్వేషన్‌లో ఉండే సిబ్బంది కూడా కనబడకపోవడంతో బయట ఏర్పాటు చేసిన ప్రైవేటు రిజర్వేషన్ల కౌంటర్లను ఆశ్రయించి టికెట్లను రిజర్వేషన్ చేయించుకోవడం కనిపిస్తుంది, అదేవిధంగా బస్టాండ్‌లో వీధి కుక్కలతో కూడా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇక బస్టాండ్ షాపుల సముదాయ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో టెండర్లకు వ్యాపారస్తులు సుమ కథ చూపకపోవడంతో బస్టాండ్లో షాపులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి, అధికంగా అద్దెలు ఉండటంతో బస్టాండ్‌లో షాపులో పెట్టేందుకు వ్యాపారాలు ముందుకు రావడం లేదు, ఈ కారణంగా పాల్వంచ బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు అత్యవసర పరిస్థితుల్లో ఏమైనా తీసుకుందామన్నా కూడా షాపులు ఏమీ లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు, ఇది ఇలా ఉండగా ఇటీవల పాల్వంచ బస్టాండ్‌లో 'కంచె' ఏర్పాటు చేయడంతో ప్రయాణికుల నరకయాతన పడుతున్నారు, బస్టాండ్ ఆవరణలో అసంబద్ధంగా ఏర్పాటు చేసిన కంచె ఇప్పుడు స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు శాపంగా మారింది. విశాలమైన ఖాళీ స్థలం ఉన్నప్పటికీ, కావాలనే బస్సులు తిరిగే సీసీ రోడ్డును ఆనుకొని ఇనుప స్తంభాలు పాతి కంచె వేయడంపై పట్టణ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంచె కారణంగా బస్టాండ్ లోపల ఒక బస్సు వస్తే, మరో బస్సు వెళ్లడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. బస్సుల మలుపుల వద్ద కంచె అడ్డుగా ఉండటంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు, ప్రయాణికులను దించడానికి వచ్చే ఆటోలు, బైకులు నిలపడానికి కూడా కనీస స్థలం లేకుండా పోయింది. ఏదైనా అత్యవసర సమయంలో వాహనాలు పక్కకు తప్పుకోవాలన్నా ఈ కంచె అడ్డుగోడలా మారింది.

**ఎవరి ప్రయోజనం కోసం ఈ కంచె? :** సాధారణంగా బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం మార్పులు చేస్తారు. కానీ, ఇక్కడ అందుకు విరుద్ధంగా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ఎందుకు కంచె వేశారో అర్థం కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీని వెనుక ఎవరి స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచ బస్టాండ్ లో ఇన్ని సమస్యలు ఉన్నాయని కొత్తగూడెం రీజినల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే స్వయంగా బస్టాండ్ ఆవరణను పరిశీలించి, ఈ కంచెను తొలగించడంతోపాటు పాల్వంచ బస్టాండు అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మున్సిపల్ అధికారులను, ఆర్టీసీ అధికారులను ఒక దగ్గరకు చేర్చి పైన తెలిపిన సమస్యలపై దృష్టి సారించి పాల్వంచ బస్టాండ్ రూపు రేఖలను మార్చి ప్రయాణికుల అవస్థలను తీర్చాలని పట్టణ ప్రజలు పలువురు కోరుతున్నారు.

## తాడిచెర్ల వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

### నూతన చైర్మన్ గా దన్నపునేని అశోక్ రావు

మల్హార్, ఏప్రిల్ 03 ప్రజాజ్యోతి : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఆలయ ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా దనపునేని అశోక్ రావు, గౌరవ అధ్యక్షులు గా సర్పంచ్ బండి స్వామి, వైస్ చైర్మన్లు గా



కామ బాపు, బొబ్బిలి నరేష్, ప్రధాన కార్యదర్శులు గా తిర్రి అశోక్, రావుల ఆంజనేయులు, కోశాధికారిగా రేపాల హరీష్, ప్రచార కార్యదర్శులు గా బూడిద రాజసమ్మయ్య, చొప్పరి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా దేవర్నేని రాజేశ్వరరావు, కేసారపు చంద్రయ్య, ఒల్లాల నాగరాజు, రావుల మొగిలి, పైడాకుల మొండయ్య, రాగం ఐలయ్య, మాచర్ల మల్లేష్, అర్ని ఉదయ్, పెద్ది మధూకర్, గుమ్మడి రవి, నారమల్ల నవీన్, మేనం రాజేష్, రావుల సమ్మయ్య, తాంద్ర మల్లేష్, బండి రణదీర్, ముడితనపెల్లి ప్రభాకర్, సింగనవేణి గంగయ్య, రేపాల శంకర్, రేపాల శంకర్, ఓజాల రాజబాపు, తమ్మిశెట్టి ప్రభాకర్ ఎన్నికయ్యారు.

## వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

మొదటిపేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్-1 జమాలపురం రామనరసింహరావు, రిజిస్ట్రార్-2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. ఇద్దరు అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో జరిపిన ఫోన్ పే పరిశీలించగా సుమారు రూ.42 లక్షలు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 70 రిజిస్ట్రేషన్ కాని డాక్యుమెంట్లను పరిశీలించారు. అదే విధంగా ఇద్దరు ఇళ్ల నుంచి రూ.24.61 లక్షల నగదును, 819.500 గ్రాముల బంగారు ఆభరణాలను, 2.600 కిలో గ్రాముల వెండి ఆభరణాలను, రూ.30 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్టార్ల అక్రమ లావాదేవీలు, అనధికారిక వ్యక్తులతో వారు సాగిస్తున్న చీకటి ఒప్పందాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్టార్లయిన జమాల్పూర్ రామ్



నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. వీరిద్దరూ డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కేవలం ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలను మాత్రమే వీరిద్దరు ప్రాధాన్యత ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తేలింది. కార్యాలయంలో పూర్తి కాని సుమారు 70 డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్టార్లు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు వాట్సాప్ చాట్ ద్వారా బట్టబయల య్యాయి. గత ఏడాది కాలంలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఈ ఇద్దరు అధికారులు సుమారు రూ. 42 లక్షలను లంచంగా తీసుకున్నట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది. కార్యాలయంలో సోదాల అనంతరం ఏసీబీ బృందాలు ఇద్దరి నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. వీరి ఇళ్లలో లక్షలాది రూపాయల నగదుతో పాటు భారీగా అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు కనుగొన్నారు. ఇక్కడ ఓ షాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. ఓ అధికారి ఇంట్లో రిజిస్ట్రేషన్ చేయని 254 ప్రభుత్వ పత్రాలు లభించడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన పత్రాలు అధికారుల ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే కోణంలో ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన పర్యాటక ఎండి గౌతమి

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ గా ఇటీవల నియమితులైన వాణి ప్రసాద్, అలాగే పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. గౌతమి శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు.. వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు పక డ్బందీ ఏర్పాట్లు

**ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**పిప్పిరి సీఎం సభను విజ యవంతం చేయాలి**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**ఉమ్మడి ఆదిలాబాద్ అభి వృద్ధిపై సీఎం దృష్టి**

**ప్రభుత్వ సలహాదారు సుద ర్శన్ రెడ్డి**

ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 3 (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా బజార్‌హ త్నూర్ మండలం పిప్రి గ్రామం లో ఈనెల 6న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించ నున్న భారీ బహిరంగ సభకు పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని జి ల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మం త్రి వివేక్ వెంకటస్వామి, ప్రభు త్వ సలహాదారు సుదర్శన్ రె డ్డి, స్థానిక శాసనసభ్యుడు అనిల్ జాదవ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదిత రులతో కలిసి సభా ప్రాంగణా న్ని పరిశీలించారు.అనం తరం నిర్వహించిన సమీక్షా సమావే శంలో మంత్రి జూపల్లి మాట్లా డుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్ర మంలో భాగంగా ముఖ్య మంత్రి ఈనెల 6న ఆదిలా బాద్ జిల్లాలో పర్యటించను న్నారని తెలిపారు. బోథ్ ని యోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేయ నున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి ది ద్దనున్నట్లు తెలిపారు.అలాగే



బాసర సరస్వతి దేవాలయ అ భివృద్ధికి రూ.300 కోట్లు, 20 27 గోదావరి పుష్కరాల కోసం రూ.500 కోట్లతో కుంభమేళా తరహాలో ఏర్పాట్లు చేయను న్నట్లు మంత్రి వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా రూ.600 కో ట్ల విలువైన అభివృద్ధి పను లకు శంకుస్థాపనలు జరగ నున్నాయని తెలిపారు. సభ కు ప్రజలు భారీ సంఖ్యలో హా జరై విజయవంతం చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటన దృ ష్ట్యా ఎక్కడా లోటుపాట్లు లే కుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా అభివృద్ధికి ఈ సభ మైలురాయిగా నిలుస్తుం దని తెలిపారు. ట్రాఫిక్ నియం త్రణ, బందోబస్తు, తాగునీరు వంటి సౌకర్యాలను సమకూ ర్చాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అ భివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చారని ప్రభుత్వ సలహా దారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. సా గునీటి, విద్యా రంగాల అభి వృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సు మారు రూ.600 కోట్ల పనుల కు శ్రీకారం చుట్ట నున్నట్లు వె ల్లడించారు. పిప్రి సభలో కీలక ప్రకటనలు వెలువడే అవకా శం ఉందని పేర్కొన్నారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ, ముఖ్యమంత్రి ప ర్యటన రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూ రు అయితే ప్రాంతం సస్యశ్యా మలం అవుతుందని తెలిపా రు. అభివృద్ధి విషయంలో రా జకీయాలకు అతీతంగా అంద రూ కలిసి పనిచే యాలని కోరా రు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈనెల 6న మధ్యా హ్నం 2:00 గంటలకు హెలి ప్యాడ్





వద్ద ముఖ్యమంత్రి చే రుకుని, అనంతరం సభా ప్రాం గణంలో అభివృద్ధి పనుల శి లాఫలకాలను ఆవిష్కరి స్తారని తెలిపారు. సభలో ప్ర సంగంతో పాటు లబ్ధిదారుల కు ఆస్తుల పంపిణీ జరుగు తుందని పేర్కొన్నారు. మహి ళా సంఘాలకు బ్యాంక్ లింకే జీ చెక్కులు, సీఎం కప్ అవా ర్డుల ప్రదానం, గ్రామ పంచా యతీలకు ఐఎస్ఓ సర్టిఫికే షన్లు అందజేయనున్నట్లు వివరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, తాత్కాలి క మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. పార్కింగ్, ట్రాఫిక్ ని యంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభ లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, అధి కారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

**తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం**

**ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం**

**బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి**

నారాయణపేట,ఏప్రిల్3(ప్రజాజ్యోతి): గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు. బీసీలకు,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు




చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గోర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు.

రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

### భారత నౌకాదళ అమ్ములపొదిలో

# మరో అస్త్రం

మొదటిపేజీ తరువాయి..

మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక



టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరెటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

## దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

మొదటిపేజీ తరువాయి..

పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967